నవతెలంగాణ 1
మహబూబ్‌నగర్
బుధవారం | నవంబర్ 13. 2024 | www.navatelangana.com

విద్యాశాఖ అధికారిగా ప్రవీణ్ కుమార్

నవ తెలంగాణ మహబూబ్ నగర్



మహబూబ్ నగర్ జిల్లా జోగులాంబ గద్వాల జిల్లా విద్యాశాఖ అధికారిగా ప్రవీణ్ కుమార్ నియమిస్తూ ప్రభుత్వం మంగళ వారం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో ఈ రెండు జిల్లాలకు విద్యాశాఖ అధికారిగా పనిచేసిన రవీందర్ పదోన్నతి విషయంలో లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు ప్రత్యక్షంగా అరెస్టు చేసిన విషయం తెలిసింది. వికారాబాద్ జిల్లా నుండి ఈ జిల్లాకు బదిలీపై వచ్చిన విద్యాశాఖ అధికారిని కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు

మత్స్యకారుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం: ఎమ్మెల్యే

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



మత్స్యకారుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం కోడూరు చెరువు, జిల్లా కేంద్రంలోని కొత్త చెరువులో,మత్స్యకారులకు చేపలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం మంచి వర్షాలు కురిశాయని, చెరువులన్నీ కూడా నిండుకుండలా ఉన్నాయని ఈరోజు విడిచే చేపలు మంచి రాబడి ఇవ్వాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్.పి.వెంకటేష్ , జిల్లా మత్సకారుల సంఘం అధ్యక్షులు గంజి ఆంజనేయులు, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, రామచంద్రయ్య, పి నర్సింలు , విజయ్ కుమార్ , నాగన్న , లక్ష్మయ్య , చెన్నయ్య రామాంజనేయులు, శ్రీనివాస్ యాదవ్, ధర్మాపూర్ నర్సింహారెడ్డి, పోతన్ పల్లి మోహన్ రెడ్డి, జె.గోపాల్, గోవింద్ యాదవ్, తెలుగు గూడెం ఆంజనేయులు , రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అభివృద్ధిలోకి రావాలి

- ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ ఫస్ట్ కార్యక్రమం ద్వారా స్వయం ఉపాధి కోర్సులలో శిక్షణ పొందుతున్న మహిళలు అభివృద్ధికిలోకి రావాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నా రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మహబూబ్ నగర్ ఫస్ట్‌లో కంప్యూటర్, టైలరింగ్ బ్యూటీషన్ కోర్సులకు 240 మంది విద్యార్థులతో శిక్షణా తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి ఎమ్మెల్యేని అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యెన్నం శ్రీనివాస్ రెడ్డి మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఒక మంచి ఉద్దేశం తో ఏర్పాటు చేసిన ఈ మహబూబ్ నగర్ ఫస్ట్ ఎందరో జీవితాల్లో వెలుగులు నింపాలన్నారు.రాష్ట్రంలోని 65 ఐటిఐ కళాశాలలను అడ్వాన్స్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ గా మార్చుతున్నామని, ఈ మధ్యనే మన మహబూబ్ నగర్ లో ఎటిసి సెంటర్ కు శంకుస్థాపన చేసుకున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. మహిళలు, యువత కు ఆర్థిక పరిస్థితి సహకరించక మధ్యలోనే చదువు ఆపిన వారికి ఒక గొప్ప అవకాశం కల్పిస్తున్నామన్నారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, పాల్గొన్నారు..

కూలీల ట్రాక్టర్ బోల్తా : పలువురికి గాయాలు

నవతెలంగాణ- జడ్చర్ల



జడ్చర్ల మండలం పెద్ద ఆదిరాల గ్రామానికి చెందిన పత్తి చెను కూలీలు ట్రాక్టర్ బోల్తాపడి 16 మంది గాయపడిన సంఘటన పెద్దదిరాల గ్రామంలో చోటుచేసుకున్నది. పత్తి చేనులో పత్తి తీయడానికి ట్రాక్టర్ లో బయలుదేరిన మహిళ కూలీలు అదుపుతప్పి బోల్తా పడింది సంఘటనలో పలువురి మహిళలకు గాయాలు అయ్యాయి గాయపడ్డ వారిని జడ్చర్ల పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో అడ్మిట్ చేశారు. గాయపడిన దొబ్బలిలలితమ్మ , సుజాత, అనిత,సుజాత, జంగమ్మ,కృష్ణవేణి, సుజాత, ఊర్మిల, ఎల్లమ్మ క్రిష్ణమ్మ లను కొడుగల్ యాదయ్య , రఘుపతిరెడ్డి. శంకర్ నాయక్, రామలింగారెడ్డి,కొండెడ్ సురేష్, యాదయ్య పరమార్శించి ధైర్యం చెప్పారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ- రాజాపూర్



రాజాపూర్ మండలకేంద్రనికి చెందిన ఉడిత్యాల లక్ష్మమ్మ(30) అనారోగ్యంతో మరణించారు. విరి మృతికి బీఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి సంతాపం తెలిపిన అంత్యక్రియలకు ఐదు వేల ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ అల్లె శ్రీనివాస్, వనపర్తి దేవేందర్, కొంగళ్ల శ్రీను, అల్లే మల్లేష్, చారుకొండ రాజు, సత్తయ్య, చిన్న వెంకటయ్య, నర్సింహా, చిన్న లింగం, పాండు గ్రామస్తులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు యువసేన నాయకులు పాల్గొన్నారు.

స్వాతికకు అభినంధనలు

నవతెలంగాణ- జడ్చర్ల



ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు జడ్పీహెచ్ఎస్ పెద్దఆదిరాల విద్యార్థిని జిల్లా కేంద్రంలో నవంబర్ 2న జరిగిన ఎస్‌జీఎఫ్ అథ్లెటిక్స్ అండర్ 14 పోటిలో పాల్గొని హై జంప్ విభాగంలో జిల్లాలో మొదటి స్థానం పొంది నవంబర్ 5న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థాయి పోటీలలో రజత పథకం సాధించింది. రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించిందని వ్యాయామ ఉపాధ్యాయుడు మోయిన్ తెలిపారు. ఈనెల 15న జరగబోయే 68వ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటలకు పాల్గొనబోయే స్వాతికను గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అభినందించారు.

కానిస్టేబుల్ కు అభినంధన

నవతెలంగాణ- జడ్చర్ల



కానిస్టేబుల్ విష్ణుమూర్తిని సీఐ ఆదిరెడ్డి, సిబ్బంది అభినందించారు. CEIRద్వారా సెల్ ఫోన్స్ రికవరీ కొరకు విశేష కృషి చేసిన పోలీస్ కానిస్టేబుల్ విష్ణుమూర్తిని జడ్చర్ల సీఐ ఆది రెడ్డి శాలువాతో సన్మానించి, అభినం దించారు. కార్యక్రమంలో ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటింటి సర్వేకు ప్రజలు సహకరించాలి

- ఎంపీడీఓ జయరాం నాయక్

నవతెలంగాణ- నవాబ్ పేట



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య,ఉపాధి,రాజకీయ,కుల సర్వేలో భాగంగా మంగళవారం అధికారులు సమగ్ర వివరాలు నమోదును పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కుటుంబ సభ్యుల వివరాల నమో దుకు, యజమానులపై ఎలాంటి ఒత్తిడి ఉండబోదని, స్వచ్ఛందంగా చెప్పే వారి వివరాలను నమోదు చేసుకుంటున్నట్లు అధికారులు పేర్కొన్నారు. మండలంలో 4226 కుటుంబాలకు సంబంధించిన వివరాలను నమోదు చేసామని తెలిపారు.ఆన్‌లైన్ నమోదు కోసం యన్మంగండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డాటా ఎంట్రీ భవనం పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎన్యూమరేటర్లు సిబ్బంది పాల్గొన్నారు..

ఉన్నత చదువులకు భార్గవి యాదవ్ ప్రయాణం

నవతెలంగాణ - రాజాపూర్



రాజపూర్ మండలంలోని దొండ్ల పల్లి గ్రామపంచాయతీలో నివాసి అయిన కత్తెర కృష్ణయ్య యాదవ్ వ్యవసాయ కుటుంబీకుడు తనా పొలంలో వ్యవ సాయం చేసు కుంటూ రాజకీయరంగంలో అరం గేట్రం వేశారు.ఈ మధ్య కాలంలో కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా ఎన్నికయ్యారు.తమ పిల్లలకు నాణ్య మైన విద్యను చదివించారు. కత్తెర కృష్ణయ్య యాదవ్, లక్ష్మమ్మ గారి దంపతులకు మూడో సంతానమైన చిన్న కూతురు భార్గవి యాదవ్ ప్రైమరీ ఎడ్యుకేషన్ బ్రిలియంట్ స్కూల్లో పదవ తరగతి పూర్తి చేశారు. పాలిటెక్నిక్ శ్రీ దత్త కాలేజ్ హైదరాబాదులో, బీటెక్ నారాయణమ్మ కాలేజ్ హైదరాబాదులో పూర్తిచేసి ఉన్నత చదువుల కొరకు లండన్ వెళ్లారు.

ఉద్యమాల సారధులు

- ప్రజాసమస్యల పరిష్కారం కృషి
- జిల్లా మహాసభల్లో ఉద్యమ కార్యాచరణకు శ్రీకారం
- లాఠీలకు తూటాలు చెరసాలలకు బెదరలే
- ఎర్రజెండాతోనే పోరాటాలు సాధ్యం
- మహబూబ్‌నగర్, వనపర్తి, గద్వాల, నారాయణపేట జిల్లా కార్యదర్శులు

జిల్లాలో ఉన్న ప్రభుత్వ పొరంపోగు భూములను పేదలకు పంచారు. ఇల్లు జాగాలు సోంతింటి నిర్మాణం కోసం ప్రభుత్వం దిగేవచ్చే వరకు ఉద్యమాలు చేశారు.కులవివక్ష రూపుమాపాలని సైకిల్ యాత్రల ద్వారా ప్రజలను చైతన్యం చేశారు. కూలీలు, రైతులు, కార్మికులు, ఉద్యోగులు, ఉపాధి రంగం వంటి అనేక సమస్యల పట్ల వీరు ఉద్యమాలు చేశారు. జిల్లా సీపీఐ(ఎం) రథసారధులు మరో సారి బాద్యతలు చేపట్టిన సందర్బంగా ప్రత్యేక కథనం

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి



సీపీఐ(ఎం) మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శిగా ఎ. రాములు



మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శిగా బాద్యతలు చేపట్టిన ఎ. రాములు మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ మండలం వాడాల గ్రామంలో పుట్టారు. ఆయన రెండు, మూడు తరగతులు గంగాపూర్, నాలుగు ఐఎంటీ నాగర్‌కర్నూల్ 9 వరకూ కల్వకుర్తిలో 10 నేషనల్ ఉన్నత పాఠశాల నాగర్‌కర్నూల్‌లో చదివారు. ఆయన పాలిటెక్నిక్‌ను మహబూబ్‌నగర్‌లో చదివారు. ఏడో తరగతిలోనే విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐతో పరిచయం అయ్యింది. విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలు కొల్లాపూర్ జరిగాయి.దానికి ప్రతినిధిగా వెళ్లారు. 1983 నుంచి జిల్లా అధ్యక్షులుగా 92 వరకు పనిచేశారు.అతర్వాత డీవైఎఫ్ఐ, ,వ్యవసాయ కార్మిక సంఘంలో పనిచేశారు. 1987లో ఎల్‌బీజీ సమక్షంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటిలోకి తీసుకున్నారు.1993లో సీపీఐ(ఎం) సెక్రటేరియట్‌లోకి వచ్చారు.విద్యార్థి సంఘం వైఎస్ ప్రసిడెంట్‌గా వ్యాకాస రాష్ట్ర వైస్ ప్రసిడెంట్‌గా ఆల్ ఇండియా కౌన్సిల్ మెంబర్‌గా పనిచేశారు. జిల్లా విభజన తర్వాత సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శిగా బాద్యతలు తీసుకున్నారు. అతర్వాత వరసగా 18,19,20 మహాసభల్లో ఆయన సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శిగా ఎన్నికయ్యారు.విద్యార్థి ఉద్యమంలో కీలకంగా పనిచేసిన ఆయన పార్టీ చేసే భూపోరాటాలు విజయవంతం చేశారు.

వనపర్తి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శిగా పుట్ట ఆంజనేయులు



వనపర్తి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శిగా పుట్ట ఆంజనేయులు ఎన్నికయ్యారు. అయన పాన్‌గల్ మండలం కేతెపల్లి గ్రామంలో పుట్ట బాలమ్మ, పుట్ట బాలయ్యలకు జన్మించారు. ఐదు వరకు కేతెపల్లిలో చది వారు. తర్వాత ఆర్థిక పరిస్థితుల వల్ల నాన్న ఆయన చదువును ఆపేశారు. ఆ తర్వాత ఆయన చొరవతోనే ఐదో తరగతి చదవడానికి హాస్టల్‌లో చేరారు. 1983-85 ఉన్నత పాఠశాల చదువు పూర్తి చేశారు. ఇంటర్ వనపర్తిలోనే అతర్వాత ఓపేన్‌లో డిగ్రీ పూర్తి చేసి న్యాయవాద చదువు కొనసాగిస్తూనే మధ్యలోనే సీపీఐ(ఎం) క్రియా శీలక రాజకీయాల్లోకి వచ్చారు. 1983లోనే ఎస్ఎఫ్ఐలో చేరారు. 1983లో సీపీఐ(ఎం) సభ్యత్వం తీసుకున్నారు. 1993 నుంచి 97 వరకు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులుగా కొనసాగారు. సీఐటియూ డీవైఎఫ్ఐ పనిచేశారు. అతర్వాత సీపీఐ(ఎం) డివిజన్ కార్యదర్శిగా కొనసాగారు. 1997లో ఉమ్మడి జిల్లా సీపీఐ(ఎం) కమిటీ మెంబరుగా చేరారు. 1997 నుంచి 2009 వరకు సీఐటీయులో కొనసాగారు.2010 నుంచి2012 వరకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులుగా పనిచేశారు. 2013 నుండి 24 వరకు సీఐటియు జిల్లా అధ్యక్షులుగా కొనసాగారు. ఇండ్ల స్థలాల కోసం చేసిన పోరాటంలో 680 మంది పాల్గొన్నారు.

మూడోసారి గద్వాల జిల్లా కార్యదర్శిగా వెంకటస్వామి ఎన్నిక



గద్వాల జిల్లా కార్యదర్శిగా వెంకటస్వామి ఎన్నికైయ్యారు. వనపర్తి జిల్లా ఏదుల మండలం సింగాయిపల్లి గ్రామంలో 1979లో జన్మించారు. 6 నుంచి 10 వరకు రేముద్దులలో పూర్తి చేసి ఓపెన్ డిగ్రీ చేశారు. విద్యార్థి దశలోనే ఎస్ఎఫ్ఐకి దగ్గరయ్యారు. గ్రామంలో భూస్వాములు దొరల పెత్తందారి తనానికి వ్యతిరేకంగా విద్యార్థి దశలో తిరుగుబాటు చేశారు.ఉమ్మడి జిల్లా కేంద్రంలో ఆరు నెలల పాటు సీఐటియు బాధ్యతలు నిర్వహించారు. 1998లో గద్వాల బాధ్యతలు స్వీకరించి అనేక పోరాటాలు చేశారు.అతర్వాత గద్వాల డివిజన్ కార్యదర్శిగా పనిచేశారు.మొన్న జరిగిన జిల్లా మహాసభలతో మూడోసారి జిల్లా కార్యదర్శిగా ఎంపికయ్యారు.గద్వాల ప్రాంతంలో ఉన్న కుల వ్యవస్థపై అనేక పోరాటాలు చేశారు. పెత్తందారులు చేస్తున్న అరాచకాలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయడంలో ఆయనకు ఆయనే సాటి.

తాగునీటి కోసం అనేక ఉద్యమాలు చేశా
నారాయణపేట జిల్లా కార్యదర్శి వెంకట్‌రామిరెడ్డి



నారాయణపేట జిల్లా ఊట్కూరు మండలం బిజ్వారం గ్రామంలో వెంకట్‌రామిరెడ్డి జన్మించారు. 4వ తరగతి వరకు బిజ్వారంలోనే చదివారు. 10 వరకు ఊట్కూరు మండలం పులిమామిడి గ్రామంలో ఇంటర్ మక్తల్‌లో చదివారు. ఇంటర్‌లోనే కమ్యూనిస్టు బావాలు కల్గిన కిష్టారెడ్డి ద్వారా వామపక్ష బావజాలానికి దగ్గరయ్యారు. అప్పట్లోనే గ్రామంలో అభ్యుదయ యువజన సంఘం పెట్టి శ్రమ దానాలు చేసేవారు. కోలాటాలు, జానపదాల రూపంలో ఆటలు పాటలు ఆడించేవారు. కూలీలను రైతులను ఏకం చేసేవారు. మొదట వామపక్ష పార్టీ అయిన ఎస్‌యుసీఐ కి ఆకర్షితుడు అయ్యారు. దాంట్లో కొన్ని సమస్యల వల్ల కమ్యూనిస్టు లీగ్ ఏర్పాటు చేయడం జరిగింది.సీపీఐఎంఎల్ ప్రజాపంథ, పీవైఎల్‌లో కొంతమేరకు పనిచేశారు. ఏడాది తర్వాత సీపీఐ(ఎం)లో చేరాను. గ్రామీణ ఆర్ఎంపీగా పనిచేస్తూనే 1989లో సర్పంచుగా పోటీ చేశారు. అప్పట్లో ఓడినా తిరిగి 1995లో సర్పంచుగా గెలిచి పారదర్శక పాలన అందించారు. అతర్వాత సీపీఐ(ఎం) డివిజన్ కార్యదర్శిగా జిల్లా కార్యదర్శిగా బాద్యతలు స్వీకరించారు. సీడ్ రైతుల సమస్యలు తాగునీటి కోసం అనేక ఉద్యమాలు చేశారు.

గ్రూప్ 3 పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయండి :కలెక్టర్

నవ తెలంగాణ మహబూబ్ నగర్



తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఈ నెల 17,18 తేదీల్లో నిర్వహిస్తున్న గ్రూప్ 3 పరీక్షలకు పకడ్బందీ గా ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం లో గ్రూప్ 3 పరీక్షల నిర్వహణ పై డిపార్మెంటల్ అధికారులు,జాయింట్ రూట్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ , ఐడెంటిఫికేషన్ అధికారులు,పోలీస్ నోడల్ అధికారులు, రీజియనల్ కో ఆర్డినేటర్ లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 17 న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్ 1 జనరల్ స్టడీస్ అండ్ జనరల్ అబిలిటీ,మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్ 2 హిస్టరీ,పాలిటీ అండ్ సొసైటీ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఉదయం పరీక్షకు ఉదయం 9.30 గంటలకు,మధ్యాహ్నం పరీక్షకు మధ్యాహ్నం 2.30 గంటలకు పరీక్షా కేంద్రం గేట్ లు మూసి వేయనున్నట్లు తెలిపారు.ఈ నెల 18 న పేపర్ 3 ఎకానమీ అండ్ డెవలప్మెంట్ ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.పరీక్షా కేంద్రం గేట్ లు ఉదయం 9.30 గంటలకు మూసి వేయనున్నట్లు తెలిపారు.పరీక్షా కేంద్రం లోకి అభ్యర్థులు మొబైల్ ఫోన్ లు,ట్యాబ్లెట్ లు,పెన్ డ్రైవ్ లు, బ్లూటూత్ డివైస్ లు,రిస్ట్ వాచ్ క్యాలుకు లెటర్ లు, లాగ్ టేబిల్ లు, వ్యాలేట్ లు, లూజ్ షీట్‌లు, పర్స్‌లు,నాట్స్, రికార్డింగ్ పరికరాలు తీసుకు వెళ్ళ రాదని తెలిపారు. జిల్లాలో మహబూబ్ నగర్, దేవరకద్ర లో 52 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించనున్న గ్రూప్ 3 పరీక్షకు 19,465 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు.పరీక్షా నిర్వహణకు ఇద్దరు రీజియనల్ కో ఆర్డినేటర్ లను నియమించినట్లు, రీజియనల్ కో ఆర్డినేటర్ -1 ఐదు రూట్ లు,25 సెంటర్ లు, రీజియనల్ కో ఆర్డినేటర్ -2 ఐదు రూట్ లు 27 సెంటర్ లు పర్యవేక్షణ చేస్తారని అన్నారు. 52 మంది డిపార్టుమెంటల్ అధికారులు,10 మంది జాయింట్ రూట్ అధికారులు,10 ఫ్లయింగ్ స్క్వాడ్ లు,224 మంది ఐడెంటిఫికేషన్ అధికారులు,పోలీస్ నోడల్ అధికారులు ఇద్దరిని నియమించినట్లు తెలిపారు. హాల్ టికెట్ పై తాజా గా అంటించిన ఫోటో ఉందా చెక్ చేయాలని అన్నారు.ఐడెంటిపి కేషన్ అధికారులు ప్రభుత్వం జారీ చేసిన ఒరిజినల్ గుర్తింపు కార్డు ఆధార్ కార్డు,పాస్ పోర్ట్,పాన్ కార్డు,డ్రైవింగ్ లైసెన్స్ హాల్ టికెట్ పై ఉన్న ఫోటో ఒకరే అని నిర్ధరించాలని అన్నారు

లోకిరేవు ఫీడర్‌లో విద్యుత్ సరఫరా అంతరాయం

నవతెలంగాణ- నవాబ్ పేట

మండల పరిధిలోని రాజపూర్ నుంచి సరఫరా అయ్యే ఫీడర్ లోకిరేవు గ్రామ సమీపంలో ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ ల పరిధిలో ఉన్న ప్రజలకు నాలుగు గంటల పాటు విద్యుత్ సరఫరా అంతరాయం ఉంటుంది అని ఏఈ సంతోష్ తెలిపారు. లోకిరేవు సబ్ స్టేషన్ లోని రైస్ మిల్ ఫీడర్ నందు మంగళ వారం ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు , మధ్యాహ్నం ఒంటిగంట వరకు మరమత్తుల కారణంగా కరెంట్ నిలిపి వేయడం జరుగుతుంది సహకరించాలని సూచించారు. లోకిరేవు,రేకులచౌడాపూర్, లింగం పల్లి కిషన్ గూడ గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు.

ప్రజాస్వామ్యం లో భౌతిక దాడులకు తావు లేదు

మద్దూర్ : నారాయణపేట జిల్లా మద్దూర్ మండలం తహసీల్దార్ కార్యాలయం ముందు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్‌పై జరిగిన దాడికి గాను ఖండించారు.ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ నిన్న వికారాబాద్ జిల్లా లాగాచెర్లలో గ్రామ సభ నిర్వహించడం కోరకు వెళ్లిన జిల్లా కలెక్టర్ మరియు అధికారుల మీద జరిగిన దాడి దురదృష్టకారామని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మహాముద్ అలీ అన్నారు. ప్రభుత్వం ఫార్మకంపెనీలు నిమిత్తం రైతుల నుంచి భూసేకరణ గ్రామ సభ నిర్వహించే సందర్భంలో అరాచక శక్తులు దాడులకు ప్రేరే పించడం ఖండిస్తూ అమాయక రైతుల మీద పోలీస్ కేషులు పెట్టి వారినే వీధిస్తే సాహించేది లేదని అన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు హనుమంతు, ఎంఆర్పిఎస్ దాసు, కాంగ్రెస్ నాయకులు కృష్ణ నాయక్, కేవీపీఎస్ నాయకులు కేశవులు, పాల్గొన్నారు.



కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు చెల్లించాలి

నవతెలంగాణ -జడ్చర్ల



కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు చెల్లించాలి. తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ అన్నారు.కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వేతనాల జీవో నెంబర్ 60 ప్రకారం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, బాలనగర్ సి హెచ్ సి లలో చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న పారిశుద్ధ్య సెక్యూరిటీ పేషంట్ కేర్ సూపర్వైజర్ కార్మికులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మంగళవారం జడ్చర్ల ఏరియా ఆసుపత్రిలో జిల్లా వైద్య సమన్వయ అధికారిని డాక్టర్ చంద్రకళ కి, ఆసుపత్రి ఆర్ ఎం ఓ డాక్టర్ ఎస్ హరినాథ్ కి డిమాండ్ నోటిసులు అందజేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నేత బాగీ కృష్ణ యాదవ్,ఆస్పత్రి బ్రాంచ్ మెడికల్ ఏఐటియుసి యూనియన్ నాయకులు, కార్మికులు నరసింహ, శేఖర్, రాజేష్ , వినయ్,ప్రమీల, విజయలక్ష్మి, మన్నెమ్మ, శివ లీల, పద్మ అలివేల, స్వాతి, భార్గవి, రజినీ, నరసమ్మ, సుక్కమ్మ, అలివేల,యాదమ్మ సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఐక్య ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారం..!

- విద్యుత్ ఎంప్లాయిస్ 327 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీధర్

నవ తెలంగాణ -మహబూబ్ నగర్ ప్రతినిధి



విద్యుత్ సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగస్తులు, ఆర్టిజన్ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐక్య ఉద్యమాలే శరణ్యమని విద్యుత్ ఎంప్లాయిస్ 327 యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీధర్ అన్నారు. సంస్థలలో పనిచేస్తున్న దాదాపు 20వేల మంది ఆర్టిజన్ కార్మికుల సమస్యల పరిష్కారానికి యూనియన్ పక్షాన కృషి చేస్తున్నట్లు చెప్పారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో సోమవారం రాత్రి జరిగిన జిల్లా జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కొంతమంది ఆర్టిజన్ కార్మికులను రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేస్తూ వారిని తప్పుదారి పట్టిస్తున్నారని ఆయన అన్నారు. గతంలో నేను చేసిన వ్యాఖ్యలను కొంతమంది వక్రీకరించారని గుర్తు చేశారు. విద్యుత్ సంస్థలలో ఉన్న ఆర్టిజన్ కార్మికుల సమస్యల పరిష్కారానికి 327 యూనియన్ ఎంతో కృషి చేస్తుందని కార్మికుల పక్షాన కోర్టులో కేసు వేయడం జరిగిందని గుర్తు చేశారు. దాదాపు 20వేల మంది ఆర్టిజన్ కార్మికులను సంస్థలో ఒకేసారి కన్వర్షన్ చేయడం సాధ్యం కాని పని అని అన్నారు. ఆర్టిజన్ కార్మికులకు ఏపీఎస్ఈబి రూల్స్ ఇప్పించేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవడం జరుగుతుందని చెప్పారు. ఇప్పటికే విద్యుత్ శాఖ మంత్రి బట్టి విక్రమార్కను కలిసి ఆర్టిజన్ కార్మికుల సమస్యను ఆయన దృష్టికి తీసుకుపోవడం జరిగిందని చెప్పారు. నవంబర్ నెలలో ఆర్టిజన్ కార్మికుల గ్రేడ్ చేంజ్ అయిన అనంతరం వారికి ఏపీఎస్ఈబి రోల ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. తొందరపాటు నిర్ణయాల వల్ల ఆర్టిజన్ కార్మికులు నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.సంస్థలో పనిచేస్తున్న కార్మికులందరూ మా యూనియన్ కు సమానమేనని గుర్తు చేశారు. 327 యూనియన్ లో ఆర్టిజన్ కార్మికులకు పదవులు ఇచ్చిన ఘనత మాకే దక్కుతుందన్నారు. మిగతా ఏ యూనియన్ లో నైనా ఆర్టిజన్ కార్మికులకు పదవులు ఇచ్చారా అంటూ ప్రశ్నించారు.గతంలో అన్ని విద్యుత్ కార్మిక సంఘాలు టీటఫ్‌గా ఏర్పడి ఆర్టిజన్ కార్మికుల కు కాస్త ఉపశమనం కలిగే విధంగా చేయడం జరిగిందని గుర్తు చేశారు. పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ లో ఇప్పటికీ కాంట్రాక్టు కార్మికులుగానే ఉన్నారని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్ సంస్థలలో పనిచేస్తున్న కార్మికులకు న్యాయం చేస్తుందన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సురేష్ గౌడ్, భూపాల్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, జిల్లా నాయకులు లాలయ్య, లక్ష్మయ్య శ్రీనివాసులు, శ్రీధర్ చారి, నిరంజన్, తిరుపతయ్య, శ్రీనివాసరాజు, తదితరులు పాల్గొన్నారు.



-నగర్ కర్నూల్ సర్కిల్ కమిటీ ఎన్నిక

-విద్యుత్ ఎంప్లాయిస్ 327 యూనియన్ నాగర్ కర్నూల్ సర్కిల్ నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీధర్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా నిరంజన్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా లాలయ్య, సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా తిరుపతయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎం. శ్రీనివాసరాజు, కోశాధికారి బి. శ్రీనివాసులు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

-నాగర్ కర్నూల్ డివిజన్ కమిటీ ఎన్నిక

విద్యుత్ ఎంప్లాయిస్ 327 నాగర్ కర్నూల్ డివిజన్ కమిటీని యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీధర్ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్షునిగా పి లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శిగా జై శ్రీనివాసులు, సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా అబ్దుల్ ఖయ్యూం, వర్కింగ్ ప్రెసి డెంట్ గా శ్రీధరా ఆచారి, కోశాధికారిగా వేణుగోపాల్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
వనపర్తి
బుధవారం | నవంబర్ 13, 2024 | www.navatelangana.com

ప్రతి రైతుకు రూ.2లక్షల రుణమాఫీ చేయండి

• మంత్రి జూపల్లికి సీపీఎం నాయకుల వినతి



నవతెలంగాణ -వీపనగండ్ల

రుణమాఫీ కొంత మందికే అయిందని, రూ.2 లక్షల ఉన్న ప్రతి రైతుకు అమలు చేయాలంటూ మండలం లోని గోవర్ధ నగిరిలో మంగళవారం సీపీఎం నాయకులు మంత్రి జూపల్లి కృష్ణారావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎండీ. మహబూబ్‌పాష, సీనియర్ నాయకుడు వెంకటస్వామి మాట్లాడుతూ మండల కేంద్రం లోని ఐఓబీ బ్యాంక్ మేనేజర్ రుణమాఫీ అయని రైతులకు కొంతమందికి రుణాలు ఇవ్వకుండా రైతులను ఇబ్బందులు గురి చేస్తున్నారన్నారు. రెండు లక్షలు ఉన్న ప్రతి రైతుకు మాఫీ చేయాలని, అదేవిధంగా రైతు భరోసా ఇవ్వాలని మంత్రిని కోరారు. అందుకు మంత్రి స్పందిస్తూ వీపనగండ్లలో ఐఓబీ మేనేజర్‌తో మాట్లాడి రైతులకు రుణాలు ఇప్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

కలెక్టరేట్ కార్యాలయ ఉద్యోగుల నిరసన

నవతెలంగాణ- వనపర్తి



కలెక్టర్ ఆదర్శ్ సురభికి వినతి పత్రమిస్తున్న ఉద్యోగులు

వికారాబాద్ జిల్లాలో అభిప్రాయ సేకరణకు వెళ్లిన రెవెన్యూ అధికారులపై జరిగిన భౌతిక దాడికి నిరసనగా వనపర్తి ఐడీఓసీలో రెవెన్యూ, వివిధ శాఖల ఉద్యోగులు, సిబ్బంది మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్ ఆదర్శ్ సురభికి వినతి పత్రం అందజేశారు. అధికారులపై దాడికి పాల్పడవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

రింగ్ రోడ్డు విక్రయించలేదంటే రాజీనామా

- రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- వీపనగండ్ల మండలంలోని వివిధ గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాల ప్రారభం
- రైతులను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవని హెచ్చరిక



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

నవతెలంగాణ- వీపనగండ్ల

గత బీఆర్ఎస్ ప్రభుత్వం రింగ్ రోడ్డును విక్రయించలేదంటే మంత్రి పదవికి రాజీనామా చేస్తానని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మండల పరిధిలోని గోవర్ధనగిరి, వీపనగండ్ల, కల్వరాళ్ల, సంగినేనిపల్లి, పుల్గర్ చర్ల గ్రామాల్లో మండల మహిళా సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాలను మంగళవారం మంత్రి ప్రారంభించారు. ఈసందర్భంగా గోవర్ధన గిరిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం చివరి విడత రైతుబంధు డబ్బులు రైతుల ఖాతాలో జమ చేయ దానికి నిధులు లేకపోవడంతో హైదరాబాద్ రింగ్ రోడ్డును అప్పనంగా రూ.7వేల కోట్లకు అమ్మి రైతుబంధు డబ్బులు జమ చేశారన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని రూ.70వేల కోట్ల అప్పుల కుప్పలుగా చేసిందన్నారు. దీం తో తెచ్చిన వాటికి వడ్డీలకు కట్టడానికే సరిపోతుందని అన్నారు. హైదరాబాదులో రింగ్ రోడ్డును అప్పనంగా 7వేల కోట్లకు 30 సంవత్సరాల పాటు లీజికిచ్చి చేతులు దులుపు కుందని విమర్శించారు. కొంత మంది బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా వేయలేదని ఇష్టమొచ్చినట్లు మాట్లాడడం సరికాదన్నారు. మా ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పాటు పడుతుందన్నారు. రైతు రుణమాఫీ చేస్తుందని బ్యాంకు అధికారుల నిర్లక్ష్యం వల్ల పూర్తి కావడం లేదనన్నారు. రైతు భరోసా త్వరలోనే వేయడం జరుగుతుందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతులకు రసీదులు ఇవ్వాలని, ధాన్యాన్ని లారీలో తీసుకువెళ్లి మిల్లు దగ్గర ఉంచిన తర్వాత రసీదులిచ్చి, తరుగు వచ్చిందని రైతులకు ఇబ్బంది గురి చేసే మిల్లర్లు, అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహిళా సంఘాలకు కమిషన్ ఎంత వస్తుందని వాటి వివరాలను సివిల్ సప్లై డీఎంను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతులకు రసీదు ఇవ్వాలని తరుగు పేరుతో కాంటా చేసేటప్పుడు 41 కేజీలకు అదనంగా తూకం చేస్తే నిర్వాహకులు, అధికారులపై చర్య తప్పదన్నారు. త్వరలో జిల్లాలో రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారుల, కలెక్టర్ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గోవర్ధ నగిరి గ్రామానికి సబ్ స్టేషన్‌ను మంజూరు చేస్తానని అన్నారు. గోవర్ధనగిరికి చెందిన బోల మోని అంజనేయు లు కొంతమంది రైతులు, గ్రామస్తుల దగ్గర వడ్డీలకు డబ్బు లు తీసుకొని చెల్లించడం లేదని మంత్రి దృష్టికి తేగా అతనిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని వనపర్తి సీఐ, వీపనగండ్ల ఎస్సై రాణి ఫిర్యాదు స్వీకరించి చీటింగ్ కేసు నమోదు చేయాలని ఆదేశించారు. వీపనగండ్ల, బెక్కెం రోడ్డు మంజూరు చేయాలని గ్రామస్తులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు సంబంధిత శాఖ అధికారులకు ఎన్ని కిలోమీటర్ల రోడ్డు అవసరమో ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. అనంతరం బ్యాంక్ మేనేజర్‌తో రైతులకు రుణాలు ఎందుకు ఇవ్వడం లేదని ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు మండల మాజీ అధ్యక్షుడు ఎత్తం.కృష్ణయ్య యాదవ్, వల్లభాపురం నారాయణరెడ్డి, పాన్‌గల్ సింగల్ విండో మాజీ చైర్మన్ బాల్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోదాల బీరయ్య యాదవ్, ఎంపీ టీసీ ల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు డాక్టర్ ఇంద్రకంటి వెంక టేష్, నాగర్‌కర్నూల్ జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వ రాల నరసింహ, మండల మహిళా సమైక్య అధ్యక్ష కార్యదర్శులు శాంతమ్మ, శ్యామల, ఏపీఎం బిచ్చన్న, డిప్యూటీ తాసీల్దార్ కృష్ణమూర్తి, కాంగ్రెస్ మండల నాయకులు ఎస్. వెంకటస్వామి, చక్ర వెంకటేష్, రామ్‌రెడ్డి, రఘునాథ్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, గోపి, వైఎస్.వెంకటయ్య, వెంకటరాజయ్య, అఖిల్, వెంకటేష్, రమేష్ గౌడ్, బి వెంకటస్వామి, సుధాకర్ రెడ్డి చుక్క కర్ణాకర్, కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడు సూర్యవంశం భానుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

• సీపీఎం రాష్ట్ర నాయకుడు ఎండీ.జబ్బార్



సమావేశంలో మాట్లాడుతున్న ఎండీ.జబ్బార్

నవతెలంగాణ- వీపనగండ్ల

ప్రజా సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఎం రాష్ట్ర నాయకుడు ఎండీ.జబ్బార్ కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో మంగళవారం నిర్వ హించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ జిల్లా మూడో మహా సభలు విజయవంతం కోసం కృషి చేసిన పార్టీ కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కామ్రేడ్ నరసింహ స్మార కార్థం నిర్వహించిన మహా సభల స్ఫూర్తితో జిల్లావ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్య మానికి నాంది పలకాలన్నారు. జిల్లాలో 36 అంశాల సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని మహా సభలో తీసుకున్న తీర్మానాలపై రాబోయే రోజుల్లో ఉద్యమాలు నిర్వహించాలన్నారు. శ్రీశైలం ముంపు నిర్వాసితులకు నియోజకవర్గ ఎమ్మెల్యే మంత్రి జూపల్లి కృష్ణారావు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చొరవ చూపాలన్నారు. జూరాల ప్రాజెక్టులో పూడిక తొలగించి ప్రాజెక్టు డిజైన్ కనుగుణంగా మరమ్మతులు చేపట్టి చిన్నంబాయి మండల చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించాలని, సింగోటం గోపల్‌దిన్నే రిజర్వాయర్ లింకు పనులు పూర్తి చేసి ఉమ్మడి మండల రైతులకు సాగునీరు అందించాలన్నారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు నష్టపరిహారం అందించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలన్నారు. సాగునీరు అందక గత సంవత్సరం పంటలు నష్టపోయిన రైతులు, ఈ సంవత్సరం భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలన్నారు.

సీపీఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ తనను జిల్లా కార్యదర్శిగా ఎన్నుకున్న కార్యవర్గం, జిల్లా కమిటీ నాయకత్వం, పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. తాను ఎస్ఎఫ్ఐ, వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూలో బాధ్యతలు నిర్వహించన్నారు. జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటు న్న సమస్యలపై ఆందోళన, పోరాటాలు నిర్వహించి సమస్యల పరిష్కారం కోసం ముందుంటానన్నారు. జిల్లా మహాసభల్లో 19 మందితో జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. మహాసభలో 19 అంశాలపై తీర్మానాలు చేసినట్లు వివరించారు. ఈ అంశాలపై రానున్న రోజుల్లో ప్రజా పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపి, రాజు, జిల్లా కమిటీ సభ్యులు కృష్ణయ్య, ఆది, మండల కార్యదర్శి బాల్‌రెడ్డి, మండల నాయకులు మురళి, సీహెచ్.వెంకటయ్య, ఆశన్న, ఈశ్వర్, నాయకులు రామకృష్ణ, నవీన్, రామన్‌గౌడ్, వెంకటేశ్వర గౌడ్, బత్తుల రాముడు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం జిల్లా కమిటీ సభ్యులకు అభినందనలు

నవతెలంగాణ- మదనాపురం

సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడిగా ఎన్నికైన మదనాపురం మండల కార్యదర్శి వెంకట్ రాములును మంగళవారం మండల నాయకులు అభినందించారు. ఈ సందర్భంగా వెంకట్రాములు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ ఆధ్వర్యంలో నిరంతర పోరాటాలు కొనసాగిస్తాన్నారు. కార్యకర్తల సమ న్వయంతో పార్టీని బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

పాన్‌గల్: సీపీఎం జిల్లా కమిటీ సభ్యులుగా పాన్‌గల్ మండల కార్యదర్శి బాల్య నాయక్, మండల నాయకుడు జీ.వెంకటయ్య ఎంపిక కావడంపై పార్టీ మండల నాయకులు, కర్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ వారిని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కమిటీ సభ్యులుగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర, జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఆధ్వర్యంలో చేపట్టే ప్రజా పోరాటంలో ప్రజలను ఐక్యపరిచి వారి సమస్యలను పరిష్కారం కోసం పనిచేస్తామన్నారు.

ప్రతి ఒక్కరికి చట్టాలపై అవగాహన ఉండాలి

• జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రజని

నవతెలంగాణ- వనపర్తి



సదస్సులో మట్లాడుతున్న రజని

చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి విరజని సూచించారు. మండల కేంద్రంలోని ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలలో మంగళవారం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ వికలాంగులకు, మహిళలకు, వరద బాధితులకు మూడు లక్షల లోపు ఆదాయం ఉన్న వారందరికీ ఉచిత న్యాయ సహాయం అందు తుందని ఆమె తెలిపారు. ఉచిత న్యాయ సహాయం పొందుటకు టోల్ ఫ్రీ నెంబర్ 15100 కాల్ చేయాలన్నారు. లోక్ అదాలతోలో ఉచిత న్యాయసేవలు ఉన్నాయని అర్హులైన సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షుడు, సఖి లీగల్ కౌన్సిల్ డేగల కృష్ణయ్య మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా 14 సంవత్సరాల లోపు పిల్లలు పని చేయరాదని, పిల్లల ను పనిలోకి పెట్టుకున్న వారిపై కఠిన చర్యలు ఉంటా యని చెప్పారు. ప్రధానోపాధ్యాయురాలు గాయత్రి విద్యా హక్కు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించండి



మంత్రి జూపల్లికి వినతి పత్రమిస్తున్న గ్రామస్తులు

నవతెలంగాణ- వీపనగండ్ల

మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలంటూ గ్రామస్తులు మంగళవారం మంత్రి జూపల్లి కృష్ణారావు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శ్యామల, చుక్క కరుణాకర్ యాదవ్, గ్రామస్తులు ముంత రవియాదవ్ మాట్లాడుతూ గ్రామంలోని ఉన్నత పాఠశాలకు కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయాలని, ఐకెపి వరి కొనుగోలు కేంద్రం స్థలాన్ని కొనుగోలు చేసి ఇవ్వాలని మంత్రిని కోరారు. మంత్రి మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించేందుకు సంబంధిత శాఖ అధికారులకు ఆదేశించారు.

గ్రూప్-3 పరీక్షకు పకడ్బదీగా ఏర్పాట్లు: కలెక్టర్ సురభి

నవతెలంగాణ- వనపర్తి

గ్రూప్-3 పరీక్షలను జిల్లాలో అత్యంత పకడ్బందీగా నిర్వహించేందుకు డిపార్మెంటల్ అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి సమావేశ మందిరంలో ఈనెల 17, 18 తేదీల్లో నిర్వహించనున్న గ్రూప్-3 పరీక్షల నిర్వహణకు డిపార్ట్ మెంటల్ ఆఫీసర్స్, ఐడెంటిఫికేషన్ ఆఫీసర్స్, రూట్ ఆఫీసర్స్, ఫ్లయింగ్ స్క్వాడ్‌లను నియమించి అధికారులకు వారి బాధ్యతలపై అవగాహన కల్పించారు. అలాగే ఆయా శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో మొత్తం 8,312 మంది అభ్యర్థులు గ్రూప్ 3 పరీక్షలు రాయనున్నారన్నారు. వీరికి వనపర్తి, కొత్తకోటలో మొత్తం 31 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణ మాదిరిగానే గ్రూప్-3 పరీక్ష అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని అలసత్వం వహించినా, నిబంధనలు అతిక్రమించిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు అవసరమైన కనీస సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రంలోకి డిపార్మెంటల్ ఆఫీసర్స్‌తో పాటు ఎవరికీ సెల్ ఫోన్ అనుమతి లేదన్నారు. ప్రతి ఇన్విజిలేటర్‌తో పాటు ప్రతి అభ్యర్థిని చెక్ చేశాకే పరీక్షా కేంద్రంలోకి అనుమతించాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, అన్ని జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్లను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండాలని విద్యుత్ శాఖ అధికారిని ఆదేశించారు. పరీక్ష ఉదయం 10 నుంచి 12:30 వరకు ఉంటుందని అభ్యర్థులను ఉదయం 8:30 నుండి 9:30 వరకు అనుమతించాలని నిమిషం ఆలస్య మైనా అనుమతించొద్దన్నారు. మధ్యాహ్నం పరీక్ష 3 నుంచి 5:30 వరకు ఉంటుందని అభ్యర్థులకు మధ్యాహ్నం 2:30 తర్వాత అనుమతి లేదన్నారు. అభ్యర్థులు బ్లూ లేదా బ్లాక్ పాయింట్ పెన్ను, హాల్ టికెట్, ఏదైనా గుర్తింపు కార్డు (ఒరిజినల్) తప్పా మరే విధమైన వస్తువులకు పరీక్ష కేంద్రంలోకి అనుమతి లేదన్నారు. మహిళా అభ్యర్థులు మంగళ సూత్రం, గాజులు తప్ప ఇతర ఆభరణాలు, హ్యాండ్ బ్యాగ్ పౌచ్‌కు అనుమతి లేదన్నారు. ఒకవేళ డౌన్ లోడ్ చేసుకున్న హాల్ టికెట్ అస్పష్టంగా, ఫోటో సరిగ్గా కనిపించకపోయినా (3) పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలతో వెబ్సైట్‌లో పెట్టిన ప్రొఫార్మలో అండర్ టేకింగ్ లెటంపై గెజిటెడ్ అధికారి సంతకం తీసుకొని రావాలన్నారు. ప్రతి అభ్యర్థి బయోమెట్రిక్ హాజరు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రంలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతి లేదని, పరీక్ష సమయం పూర్తి అయ్యాకే ఓఎంఆర్ షీట్ తీసుకొని అభ్యర్థిని బయటికి పంపిం చాలని, పరీక్ష మధ్యలో ఎట్టి పరిస్థితుల్లో బయటికి వదలొద్దని సూచించారు. రూట్ ఆఫీసర్లు కేటాయిం చిన రూట్‌ల వారీగా సమయానికి ప్రశ్న పత్రాలు, ఓఎంఆర్‌షీట్‌లు పరీక్ష కేంద్రాలకు తరలించి పరీక్ష అనంతరం భద్రంగా స్ట్రాంగ్ రూమ్‌కు తరలించాల న్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్, పరీక్షల నోడల్ అధికారి సంచిత్ గంగ్వార్, అడిషనల్ ఎస్పీ తేజావత్ రామదాసు, వివిధ శాఖల సంబంధిత అధికారులు, రీజినల్ కోడినేటర్ రామ్‌నరేష్, డిపార్మెంటల్ ఆఫీసర్స్, రూట్ ఆఫీసర్స్, ఐడెంటిఫికేషన్ ఆఫీసర్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్



సమావేశానికి హాజరైన అధికారులు, సిబ్బంది

ఎన్యుమరేటర్లను పర్యవేక్షించాలి

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేస్తున్న ఎన్యుమరేటర్లను సూపర్ వైజర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం గోపాల్ పేట మండల పరిధిలోని తాడిపర్తి, చెన్నూర్ గ్రామాల్లో పర్యటించిన కలెక్టర్, ఎన్యుమరేటర్లు సర్వే చేస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర సర్వేలో భాగంగా ఎలాంటి అలసత్వం లేకుండా పకడ్బందిగా చేపట్టాల న్నారు. ఎన్ని ఇండ్లు సర్వే పూర్తి చేశారు అనే వివరాలు ప్రతి రోజు సాయంత్రం లోపు స్ప్రెడ్ షీట్‌లో నమోదు చేయాలని సూచించారు. ప్రజలు సర్వే సిబ్బందికి కావాల్సిన సమాచారాన్ని అందించడంలో సహకరిం చాలన్నారు.

కొనుగోలు కేంద్రాల పరిశీలన

గోపాల్ పేట మండలంలోని చెన్నూరు, వనపర్తి మండల పరిధిలోని చీమనగుంటపల్లిలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో, వ్యవసాయ మార్కెట్ యార్డులో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. దొడ్డు, సన్నాలు వేరువేరుగా కొనుగోలు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే లోడింగ్ జరిగి అన్లోడ్ చేసుకుంటేనే రైతులకు నగదు పడుతుందని, కాబట్టి డేటా నమోదు వేగంగా జరగాలన్నారు. అనంతరం, చిట్యాల శివారులో ఉన్న గోదాం లను సందర్శించిన కలెక్టర్ ధాన్యం నిలువ చేయడానికి ఎంత మేర ఖాళీ స్థలం ఉందని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట సివిల్ సప్లై అధికారి కాశీవిశ్వనాథ్, వనపర్తి , గోపాల్‌పేట తహసీల్దార్లు రమేష్ రెడ్డి, తిలక్ రెడ్డి, ఎంపీడీవో తదితరులు ఉన్నారు.

పట్టణాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

• మున్సిపల్ కమిషనర్ గణేష్‌బాబు

నవతెలంగాణ -పెబ్బేరు



బాధ్యతలు సీకరిస్తున్న గణేష్‌బాబు

పట్టణాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ కే.గణేష్‌బాబు అన్నారు. మంగళవారం పెబ్బేరు మున్సిపల్ కమిషనర్‌గా ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు సమగ్ర సర్వే వేగంగా కొనసా గించాలని, సర్వేపై నిర్లక్ష్యం వహించొద్దని సూచించారు. పట్టణ ప్రజల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారి స్తానని అన్నారు. మున్సిపల్ కార్మికుల వేతనాలు రెండు రోజుల్లో చెల్లిస్తామన్నారు. వారంవారం జరిగే పెబ్బేరు సంత ఆదాయం రూ. 6లక్షల మేర ఉందని, వాటిని పట్టణ ప్రజల అవసరాలకు వినియోగించనున్నట్లు తెలిపారు. మున్సి పాలిటిలోని ప్రధాన సమస్యలపై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. పట్టణాభివృద్ధి కోసం పాలకవర్గం ప్రజా ప్రతినిధులు, ప్రజలు, సిబ్బంది సహకారం ఉండాలన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన



వాకింగ్, రన్నింగ్ ట్రాక్‌లను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి

నవతెలంగాణ -ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలోని జాతర మైదానంలో చేపట్టిన వాకింగ్ ట్రాక్, రన్నింగ్ ట్రాక్‌లను మంగళవారం మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రూ.16 లక్షలతో వీటిని నిర్మించినట్లు ఆమె పేర్కొన్నారు. ప్రజలు వీటిని వినియోగించుకోవాలన్నారు. ఆమె వెంట స్థానిక నాయకులు ఉన్నారు.

విద్యార్థులకు నోట్‌పుస్తకాల పంపిణీ



విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేస్తున్న ఎంఈవో జయరాములు

నవతెలంగాణ-పెబ్బేరు

పెబ్బేరులోని తెలంగాణ మోడల్ స్కూల్ , జూనియర్ కళాశాల విద్యార్థులకు మంగళవారం వనపర్తికి చెందిన విష్ణుమూర్తి తన తండ్రి చిన్నయ్య స్మారకార్థం మండల విద్యాధికారి జయరాములు చేతుల మీదుగా నోటు పుస్తకాలు పంపిణీ చాశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టి.నరేష్‌కుమార్, అధ్యాపకులు చిన్నగోపాల్, చిన్నయ్య,విజయలక్ష్మి, మంగమ్మ, డా.బుచ్చయ్య, ఫకీరయ్య, నర్సింహులు, డా.నాగరాజు, రమేశ్, వేణుగోపాల్, నాగమణి, రవికుమార్, హేమలత, అంజనీదేవి, సాహిత్య, వేణుగోపాల్, ఉదయ్, అబ్దుల్ మోసిన్, ఖదీర్, హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

చట్టబద్ధమైన దతతపై అవగాహన

నవతెలంగాణ- వనపర్తి

వనపర్తి ప్రభుత్వ నర్సింగ్ కాలేజీలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం చట్టబద్ధమైన దత్తత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మమ్మ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం తరపున అనాథ పిల్లలు, వదిలి వేయబడిన పిల్లలు, పడి వేయబడిన పిల్లలు, సరండర్ చేసిన పిల్లలను బాలల సంక్షేమ సమితి ద్వారా లీగల్లి ఫ్రీ ఫర్ అడాప్షన్‌గా గుర్తించి, కారా ద్వారా, దత్తత ఇవ్వడం జరు గుతుందన్నారు. ఎవరైనా పిల్లలు లేని తల్లితండ్రులు పిల్లలు కావాలనుకుంటే కారా వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యమంలో విష్ణు, రాంబాబు, సురేందర్, ప్రిన్సిపాల్ ఇందిరా ఝాన్సి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించండి

• పెబ్బేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ప్రమోదిని రెడ్డి

నవతెలంగాణ -పెబ్బేరు



రైతులు పండించిన వరి ధాన్యాన్ని దళారులకు అమ్ముకొని నష్టపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గౌని ప్రమోదిని రెడ్డి అన్నారు. పెబ్బేరు మార్కెట్ యార్డ్‌లో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆమె సింగిల్ విండో చైర్మన్ కోదండరాంరెడ్డి,వైస్ చైర్మన్ విజయ్ వర్ధన్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రె స్ ప్రభుత్వం సన్నరకం దాన్యానికి 500 బోనస్, మద్దతు ధర కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, డైరెక్టర్ మోతె రాములు, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్,జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్, రైతు కమిటీ మండల అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి, మాజీ డైరెక్టర్ రాములు, నాయకులు దయాకర్ రెడ్డి, యుగంధర్‌రెడ్డి, శివసాయి, లక్ష్మణ్, రాము, శివకుమార్ రాజేష్, జగదీష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

గోపాల్‌పేట్‌లో..

వనపర్తి : గోపాల్‌పేట్ మండల కేంద్రంలోని కోదండరామస్వామి దేవాల యం వద్ద ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఉమ్మడి గోపాల్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మందా సత్యశీలారెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దళారులకు ధ్యానం అమ్మి నష్టపోవద్దని, ప్రభుత్వ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం లోనే వరి ధాన్యం విక్రయించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు శివన్న, నాగశేషు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొంకి వెంకటేష్, యూత్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు ఎండి బాలపీర్, కేతేపల్లి వెంకటయ్య, సింగల్విండో చైర్మన్ రఘు యాదవ్, ఐకేపీ సిబ్బంది నిర్మల, ఏపీఎం చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

నవతెలంగాణ -పెబ్బేరు



పెద్దయ్య (ఫైల్)

పెబ్బేరు మున్సిపలిటీలోని కిష్టారెడ్డిపేటలో ఓ వ్యక్తి అను మానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఎస్సై హరిప్రసాద్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కిష్టారెడ్డిపేటకు చెందిన ధూపం పెద్దయ్య (50) కుమార్తె వివాహం గురించి కొంత కాలంగా కుటుంబ సభ్యు లతో కలహాలు చోటు చేసుకున్నాయి. పెద్దయ్య సోమవారం రాత్రి అందరూ నిద్ర పోయాక వంట గదిలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని కుటుంబ సభ్యుల సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వనపర్తి జిల్లా ఆసుపత్రికి తరలించారు. మృతుడి సోదరుడు ధూపం సర్వేశ్వర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. కాగా పెద్దయ్య మృతిపై కాలనీవాసులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలే కుమార్తె వివాహం కుదరగా పెద్దయ్య బావమరుదులు, కుమా రులు, భార్య క్రైస్తవ పద్ధతిలో పెళ్లి జరిపించాలని చెప్పగా పెద్దయ్య హిందూ సంప్రదాయం ప్రకారమే చేయాలని పట్టుబట్టి నందుకే అందరూ కలిసి సోమవారం మధ్యాహ్నం పెద్దయ్య కాళ్లు, చేతులు కట్టేసి కొట్టినట్లు స్థానికులు చెప్పారు. రాత్రికి పెద్దయ్యను చంపి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు చిత్రీకరించారని వారు ఆరోపించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
బుధవారం నవంబర్ 13, 2024 www.navatelangana.com

యూత్ డిక్లరేషన్ అమలు చేయాలి

- డీవైఎఫ్ఐ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు ఆర్.శ్రీనివాసులు



నవతెలంగాణ-కందనూలు

కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన యూత్ డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని డీవైఎఫ్ఐ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు ఆర్.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. మంగళవారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో డీవైఎఫ్ఐ నాగర్‌కర్నూల్ మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రంగారెడ్డి జిల్లాలో యూత్ డిక్లరేషన్‌ను ప్రకటించారు. కానీ ఏ ఒక్కటి కూడా అమలు చేయడం లేదన్నారు. ప్రభుత్వం మారుతే నిరుద్యోగుల ఉద్యోగాలు వస్తాయని ఎన్నో ఆశలతో ఉన్న యువతను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. యూత్ డిక్లరేషన్‌లో ఐదు అంశాలు ఉన్న ఏ ఒక్కదాన్ని అమలు చేయడం లేదన్నారు. రాష్ట్రంలో రోజురోజుకు నిరుద్యోగం పెరిగిపోతున్న ప్రభుత్వాలు మాత్రం సమస్యను పరిష్కారించడంలో విఫలమయ్యారన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా యూత్ డిక్లరేషన్‌లో ఉన్న అంశాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కే.గీత, డీవైఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి గుంపల్లి అశోక్, నాయకులు నాగపూర్ మధు, ఆంజనేయులు, కురుమయ్య, మహేష్, బద్రి, శివ, వినోద్, అనిల్, సుల్తాన్, రాజు, చందు పాల్గొన్నారు.



రైతులందరికీ రుణమాఫీ చేసి తీరుతాం..

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

నవతెలంగాణ -కల్వకుర్తి

అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రైతులందరికీ రెండు లక్షల లోపు రుణమాఫీ చేసి తీరుతామని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని ఎల్లికట్ట గ్రామంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. ఇప్పటికే రైతులకు 18వేల కోట్ల రుణమాఫీ చేయడం జరిగిందని, మిగిలిపోయిన రైతులకు సైతం నూటికి నూరు శాతం రుణమాఫీ చేస్తామని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట తప్పే వ్యక్తి కాదని గుర్తు చేశారు. రైతుల పండించిన పంటలకు బోనస్ 500 ఇస్తున్నామని వివరించారు. గత ప్రభుత్వం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందని విమర్శించారు. గుట్టలు, రాళ్ల, రప్పలకు రైతుబంధు ఇచ్చి రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించారన్నారు. నాణ్యమైన వరి ధాన్యాన్ని మిల్లర్ వద్దకు తీసుకెళ్తే మీకు మంచిరేటు దొరుకుతుందని రైతులకు సూచించారు. కొంతమంది ఉద్దేశపూర్వకంగానే ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని వారి మాటలు నమ్మొద్దని కోరారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నూటికి నవ శాతం అమలు చేయడానికి ప్రభుత్వం ముందుకు సాగుతుందని చెప్పారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాకేష్ కుమార్, ఆనంద్ కుమార్, జిల్లెల్ల రాములు, సంజీవ్ యాదవ్, రమాకాంత్ రెడ్డి, సురేందర్ రెడ్డి, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

కలెక్టర్‌పై జరిగిన దాడిలో బీఆర్ఎస్ నేతల పాత్ర

- ఎమ్మెల్యేలు డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ రాజేష్



నవతెలంగాణ-కందనూలు

కొడంగల్ నియోజకవర్గంలో నిన్న కలెక్టర్‌పై జరిగిన దాడిలో బీఆర్ఎస్ నాయకుల పాత్ర స్పష్టంగా ఉందని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆరోపించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే రాజేష్ రెడ్డితో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ నేతలు రెచ్చగొట్టడం వల్లే అధికారులపై దాడులు చేశారన్నారు. ఈ ఘటనపై సమగ్రమైన విచారణ జరిపించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మాజీ ఎంపీపీకి గ్రామస్తులు కృతజ్ఞతలు

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి



మండల పరిధిలోని మరికల్ గ్రామంలో కొన్ని కాలనీలలో కరెంటు పోల్స్, వైరు లేక చీకట్లో మసలివారు, గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయాన్ని మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ దృష్టికి తీసుకు వెళ్లగా వెంటనే సానుకూలంగా స్పందించి మంజూరు చేయించారు. మాజీ ఎంపీపీ ఆదేశాల మేరకు గ్రామంలో అవసరమైన చోట కరెంటు పోల్స్ నాటించారని గ్రామ కాంగ్రెస్ నాయకులు తెలిపారు. అడిగిన వెంటనే కరెంట్ పొల్లు, వైర్లు గ్రామస్తులు మాజీ ఎంపీపీకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు మడ్డి ఇమాన్ గౌడ్, హబీబ్, నరేంద్ర చారి, పుట్ట రాములు, కొల్లే ఈశ్వర్, పుట్ట లింగస్వామి, మనేమొ ని వెంకటయ్య, తదితరులు ఉన్నారు.

నూతన సర్వీసులపై అవగాహన



నవతెలంగాణ-కందనూలు

రాబోయే నూతన సర్వీసులపై మీ సేవా నిర్వాహకులు అవగాహన కలిగి ఉండాలని ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ (ఈడీఎం) నరేష్ అన్నారు. ఈఎస్‌డి కమిషనర్ ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో జిల్లా పరిధిలోని అన్ని మీ సేవా కేంద్రాల ఆపరేటర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ సేవా కేంద్రాల నిర్వాహకులు అక్రమాలకు పాల్పడితే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం సేవలకు ప్రజల నుంచి రుసుము తీసుకోవాలని, అధికంగా వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో డీఎం శ్రీనివాస్, జిల్లాలోని అన్ని మీ సేవా కేంద్రాల ఆపరేటర్లు పాల్గొన్నారు.

కష్టాల్లో ఉన్నవారికి అండగా కాంగ్రెస్

- నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జ్ మధుసూదన్ రెడ్డి

నవతెలంగాణ - ఊరుకొండ



కష్టాల్లో ఉన్న బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎల్ల వేళలా అండగా ఉంటుందని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జ్ మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని జగబోయిన్‌పల్లి గ్రామానికి చెందిన జంగమ్మ రామచంద్రయ్య మెదడుకు సంబంధించిన వ్యాధితో బాధపడ తూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో మెరుగైన చికిత్స నిమిత్తం నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి సహకారంతో రూ.2లక్షల 50వేల ఎల్‌ఓసీని మంజూరు చేయించి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

గందరగోళానికి గురి చేస్తున్న కుల గణన సర్వే

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాల నరసింహ

నవతెలంగాణ-కందనూలు



ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగనున్న సర్వేలో అధికారులు అడుగు తున్న సమాచారం వలన ప్రజలు చాలా గందరగోళానికి గురవుతున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాల నరసింహ అన్నారు. మంగళవా రం జిల్లా కేంద్రంలోని లక్ష్మీనాచారి కార్యాలయంలో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సర్వేలో అధికారులు ప్రజలను అడుగుతున్న ఆధార్ కార్డు అలాగే పాన్ కార్డు, పాసు బుక్, రేషన్ కార్డు తదితర వివరాలను సేకరించడం సరైనది కాదన్నారు. సంక్షేమ పథకాల ను కోత పెట్టడానికి ఇలాంటివి సేకరిస్తున్నారని ప్రజల్లో తీవ్రమైన ఆందోళన గందరగోళం నెలకొన్నదన్నారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుల హెచ్ ఆనంద్ జి, వార్ల వెంకటయ్య, కే.కేశవ గౌడ్, ఎస్ఎండి.ఫయాజ్, జిల్లా కార్యవర్గ సభ్యులు కోళ్ల యేసయ్య టి.నరసింహ, విజయుడు, ఈర్ల చంద్రమౌళి, కొమ్ము భరత్, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

నేడు సామూహిక తులసి కల్యాణం

నవతెలంగాణ-బిజినేపల్లి

క్రోధినామ సంవత్సరం కార్తీకమాసం క్షీరాబ్ది ద్వాదశి పురస్క రించుకొని మండల పరిధిలోని పాలెం గ్రామంలో వేంకటేశ్వర స్వామి దేవాల యంలో బుధవారం తులసి దామోదర కళ్యాణం బుధవారం సామూహికంగా నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు కొరవి రామానుజాచార్యులు తెలిపారు. ఉదయం 6గంటలకు ఆలయ ఆవరణలోని శివాలయంలో ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు ఉన్నాయని తెలిపారు. సాయంత్రం 6గంటలకు సామూహిక దీపారాధన, 6.30గంటలకు సామూహిక ఆకాశ దీపోత్సవం, అనంతరం 6.45 నిమిషాలకు తులసి దామోదర కళ్యాణం భక్తులచే సామూహికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తులసి కళ్యాణోత్సవ కార్యక్రమానికి భక్తులు పూలు, పండ్లు టెంకాయలు, స్వామి వారికి వడి బియ్యం పూజా సామాగ్రి తమ ఇంటి నుండి తెచ్చుకోవాలని సూచించారు.

గ్రూప్-3 పరీక్ష సజావుగా నిర్వహించాలి

- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్
- జిల్లాలో 33 సెంటర్లలో 9478 మంది అభ్యర్థులు
- పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

గ్రూప్-3 పరీక్ష సజావుగా నిర్వహించాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-3 పరీక్ష నిర్వహణకు సంబంధించి చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్, రూట్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్, పోలీస్ అధికారులతో శిక్షణ తరగతులను నిర్వహించారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-3 పరీక్ష కోసం జిల్లాలో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా



కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంతో పాటు, బిజినపల్లి, తెలకపల్లి మండల కేంద్రాలలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో 33 సెంటర్లలో 9478 మంది అభ్యర్థులు గ్రూప్-3 పరీక్ష వ్రాయనున్నట్లు తెలిపారు. ఈనెల 17న ఉదయం 10గంటల నుంచి 12:30 వరకు జనరల్ స్టడీస్, జనరల్ ఎబిలిటీ పేపర్-1, మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 5:30 వరకు హిస్టరీ -పాలిటి -సోసైటి పేపర్-2, 18న ఉదయం 10గంటల నుంచి 12:30 వరకు ఎకానమీ డెవలప్‌మెంట్ పేపర్-3 పరీక్షలు నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరీక్ష సమయానికి అరగంట ముందే పరీక్ష కేంద్రం గేటు మూసి వేస్తారని తెలిపారు. పరీక్ష రాసే అభ్యర్థులను క్షుణ్ణంగా పరిశీలించి పరీక్షా కేంద్రంలోని అనుమతించాలన్నారు. పరీక్ష కేంద్రాలలోకి ఎలక్ట్రానిక్ వస్తువులు, బంగారు, వెండి అనుమతి లేదన్నారు. సాధారణ చేతి గడియారం మాత్రమే అనుమతి ఉందన్నారు. కంటి చూపు లేని వారికి టీజీపీఎస్సీ మార్గదర్శకాలకు అనుగుణంగా స్క్రైబ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని పోలీసు అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ రామేశ్వర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-వెల్దండ

నిర్లక్ష్యం విడనాడి.. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు చదువుతోపాటు ఆరోగ్యం సైతం అంతే ముఖ్యం అనే ఉద్దేశంతో అనేక రకాల పథకాలతో విద్యార్థులకు, చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించేందుకు కృషి చేస్తున్న క్రింది స్థాయిలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా విద్యార్థుల, చిన్నారులకు నాణ్యమైన భోజనం, పౌష్టికాహారం అందించడంలో విఫలమవుతున్నారని ఆయన అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని 1వ నెంబర్ రేషన్ షాప్ తనిఖీ చేయడంతో పాటు, 2వ నెంబర్ అంగన్వాడీ కేంద్రం, ఎమ్మార్సీలోని ప్రాథమిక పాఠశాల మధ్యాహ్న భోజనాన్ని, బీసీ బాలుర వసతి గృహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, కమిషన్ సభ్యులు ఓరంటి ఆనంద్, రంగినేని శారద, బుఖ్య జ్యోతిలకు జిల్లా సివిల్ సప్లై అధికారి శ్రీనివాస్, డీఎం రాజేందర్ రెడ్డి, డీఆర్డీఓ ఓబులేషు, ఆర్డీవో శీను నాయక్ తదితర జిల్లా అధికారులు పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం రేషన్ దుకాణంలో రికార్డులను ఫుడ్ కమిషన్ బృందం పరిశీలించింది. స్టాక్ బోర్డు వివరాలు నమోదు చేయకపోవడం, రేషన్ దుకాణం వద్ద ఫిర్యాదు డబ్బా ఎందుకు ఏర్పాటు చేయలేదని రేషన్ నిర్వాహకుడు దేవేందర్‌ను ప్రశ్నించారు. రేషన్ డీలర్లు ఒక్కో సంచిలో బియ్యం తక్కువ తూకం వస్తున్నాయని ఫుడ్ కమిషన్ బృందం దృష్టికి తీసుకురాగా రేషన్ షాప్‌లోని రేషన్ బియ్యం బస్తాలను తూకం వేసి చూశారు. అలాగే వెల్దండలోని 2వ నెంబర్ అంగ న్వాడీ కేంద్రాన్ని సందర్శించగా అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులు 17మంది గాను 10





మంది వచ్చినట్లు హాజరు పట్టిక చూసి మిగతావారు రాకపోవడానికి గల కారణాలను అంగన్వాడీ టీచర్‌ను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రం లోని ఓ చిన్నారి బరువు తూకం వేయగా వయసుకు తగిన తూకం లేకపోవడంతో బరువు తక్కువ ఉన్న చిన్నారులకు సరైన మోతాదులో పౌష్టికాహారం అందించడం లేదా అని అంగన్వాడీ టీచర్ మాసమ్మపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్వాడీ కేంద్రాన్ని గత ఆరు నెలలుగా సూపర్వైజర్ గానీ, సీడీపీఓ గానీ ఎందుకు తనిఖీ చేయలేదని వారిపై అసహనం వ్యక్తం చేశారు. అంగన్వాడీ కేంద్రంలో మెనూ బోర్డు తప్పనిసగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే ఎంఆర్సీ పాఠశాల లోని విద్యార్థుల మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. అందుకు మండల విద్యాధికారి, హెచ్ఎం బాధ్యత వహించాలని సూచించారు. వెల్దండ బీసీ వసతిగృహాన్ని సందర్శించిన ఫుడ్ కమిషన్ బృందానికి హాస్టల్లో నెలకొన్న సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహ వార్డెన్ రామకృష్ణ స్థానికంగా ఉండడం లేదని, సరైన భోజనం అందించేందుకు చొరవ చూడడం లేదని విద్యార్థులు ఫుడ్ కమిషన్ ముందు ఏ కరువుగా తమ సమస్యలు చెప్పుకున్నారు. వసతి గృహంలో డ్రైనేజ్ సమస్య ప్రధానంగా ఉండడంతో ఎంపీడీవో సత్యపాల్ రెడ్డిని ప్రశ్నించి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. శిధిలావస్థలో ఉన్న వసతి గృహ గదులను సందర్శించి పరిశీలించి, ప్రధానంగా చలికాలం కావడంతో వసతి గృహంలోని గదులకు మరమ్మత్తు చేయించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి ఖజా నజీమ్ అలీకి సూచించారు. కార్యక్రమంలో డీడబ్ల్యూఓ రాజేశ్వరి, తహ సిల్దార్ కార్తీక్ కుమార్, ఎయిర్‌ఫోర్స్‌మెంట్ డీటీ రాఘవేందర్ రెడ్డి, సివిల్ సప్లై సీనియర్ అసిస్టెంట్ అలీబాబా, ఎంఈఓ చంద్రుడు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

పత్తికి గిట్టుబాటు ధర ఇవ్వాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసులు
- వ్యాపారస్తుల తూనిక కొలతలను తనిఖీ చేయాలి

నవతెలంగాణ-తాడూరు

పత్తికి గిట్టుబాటు ధర క్వింటాల్‌కు రూ.15వేలు ఇవ్వాలని, పత్తి వ్యాపారస్తుల కాంటాలను, తూనిక కొలతల అధికారులు తనిఖీలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో సీపీఐ(ఎం) జనరల్‌బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అధిక మొత్తంలో పత్తిని నమ్ముకొని రైతులందరూ జీవనం కొనసాగిస్తుంటే ఆరుగాలం కష్టపడ్డా ప్రభుత్వం పత్తికి రూ.15వేలు క్వింటాల్‌కు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటకు దళారీలు పత్తి పంటను తూకంలో, రేట్‌లో మోసం చేస్తున్నారన్నారు. దీని వెంటనే తూనిక కొలతల అధికారులు కాంటాలను తనిఖీలు చేయాలని, రైతులను మోసం చేస్తున్న ప్రతి వ్యాపారస్తులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అకాల వర్షాల వల్ల పత్తి కలరు వచ్చి అనేక రకాలుగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పెట్టుబడికి సమానంగా వచ్చినా సరే అనే భావనతో రైతులున్న వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. దీనివల్ల రైతాంగం దిగాలుగా ఉన్నారు. అలాగే ప్రైవేటు వడ్డీ వ్యాపారులను మధ్య దళారులను అడ్డుకోవాలని వారి దోపిడిని అరికట్టి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రైతాంగం దేశానికి వెన్నెముక అనే మాట ప్రభుత్వం మాటల్లో ఉంచడం కాకుండా చేతల్లో రైతాంగాన్ని ఆదుకోవాల్సిన అవసరం ఈ తరుణంలో ఎంతైనా ఉన్నదన్నారు. అలాగే రైతు రుణమాఫీ నేటికీ 45శాతం



రైతాంగానికి కాలేదని, రెండు లక్షల రుణమాఫీ ఇప్పటికి అమలు కాలేదని తీవ్ర ఆందోళనలు రైతులు ఉన్న ప్రభుత్వం ఇప్పుడు అప్పుడు అంటూ కాలం గడుపుతుంది తప్ప రుణమాఫీ చేసే పరిస్థితి ఇచ్చిన మాట కట్టుబడే పరిస్థితి లేదన్నారు. 2 లక్షల గురించి తెచ్చుకున్న రైతులు మిగతా డబ్బులు కట్టి నెలలు గడుస్తున్న వారికి మాఫీ కాక కఠిన డబ్బులు రాక తీవ్ర మనోవేదంలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల నుంచి కూలీలను ఆటోల ద్వారా తీసుకొచ్చి ఆటో కిరాయిలు, కూలీల కథనపు ఖర్చులు చెల్లిస్తున్న పరిస్థితి గ్రామాలలో ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. పత్తికొనే సందర్భంలో ప్రైవేటు వడ్డీ వ్యాపారులు తూకాలలో కూడా తీవ్రమైన మోసాలకు పాల్పడుతున్న వైనం ఉన్నది. అయినా వ్యవసాయ అధికారులు కానీ ప్రభుత్వం కానీ ఇతర యంత్రాంగం గాని పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. తక్షణం ప్రైవేటు వడ్డీ వ్యాపారుల మోసానికి కళ్లెం వేసి ప్రభుత్వమే గిట్టుబాటు ధర చెల్లించి పత్తిని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అంతటి కాశన్న, సీనియర్ నాయకులు మచింతల ఆంజనేయులు, వెన్నుపోతుల వెంకటస్వామి, శంకర్, శ్యాంసుందర్, బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

పలు హోటళ్లలో తనిఖీలు

- నోటీసులు జారీచేసిన జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ మనోజ్




నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండల కేంద్రంలో ఉన్న హోటళ్లను జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ మనోజ్ మంగళవారం తనిఖీ చేశారు. ప్రధాన రహదారికి ఇరువైపుల ఉన్న హోటళ్లలో చికెన్, భోజనం, చపాతీలకు వాడే నూనెను, వంటగదులలో భోజనాలకు వాడే పలు వంట సామాగ్రిని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా హోటళ్లలో వంట చేసే వారు తలకు క్యాప్, ఆప్రాన్ తప్పకుండా వేసుకుని వంట చేయాలని వారిని హెచ్చరించారు.అలాగే వంట చేసే ఆవరణ పరిశుభ్రంగా లేకపోవడంతో హోటల్ యజమానులకు హెచ్చరించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా వండుతున్న చికెన్, చికెన్ బిర్యానికి వాడుతున్న సామాగ్రిని చపాతిలకు వాడే నూనెను పరిశీలించారు. చపాతిలకు వాడే నూనెను ప్రతిరోజు మిగిలిన నూనెను పారబోసి రోజు తాజా నూనెను వాడాలన్నారు. వంట వండే పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా లేవని మరోసారి తనిఖీలకు వస్తే ఇలా కనిపించరాదన్నారు. పలు హోటళ్లలో నమూనాలను సేకరించి వాటిని ల్యాబ్‌కు పంపించారు. హోటళ్లకు వచ్చే ప్రజలకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. లేని పక్షంలో వారిని ఉపేక్షించేది లేదన్నారు. ఈ సందర్భంగా లైసెన్స్ లేని హోటళ్లకు నోటీసులు జారీ చేశారు. 15 రోజుల్లో లైసెన్సులు తీసుకోకుంటే సీజ్ చేస్తామని హెచ్చరించారు.

బీటీ రోడ్డు పనులను పరిశీలన

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని వెన్నచర్ల గ్రామం నుంచి గన్యావుల గ్రామం వరకు నిర్మిస్తున్న బీటీ రోడ్ పనులను మంగళవారం మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, పంచాయతీ రాజ్ శాఖ ఏఈ సాయిరాములు గ్రామస్తులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మాట్లాడుతూ రైతులు పొలాలకు వెళ్లడానికి, ప్రజలు సౌకర్యం కోసం బీటీ రోడ్డు సౌకర్యం కల్పించాలని తాను ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును కోరగా ఆయన వెంటనే స్పందించి బీటీ రోడ్ నిర్మాణ పనుల కోసం రూ.3కోట్ల 40లక్షలు మంజూరు చేయించారని తెలిపారు. కాంట్రాక్టర్ బీటీ రోడ్డు పనులలో నాణ్యత లోపం లేకుండా చేయించాలని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. గ్రామ ప్రజలు, రైతులు మంత్రి జూపల్లి కృష్ణారావుకు, మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్‌కు, ఏఈ సాయి రాముకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ మాజీ ఎంపీటీసీ డి.రవికుమార్,



కాంగ్రెస్ సీనియర్ నాయకులు నక్క వేణుగోపాల్ యాదవ్, గ్రామ మాజీ ఉప సర్పంచ్‌లు భీరం భాస్కర్ రెడ్డి, గడ్డిగోపుల పర్వతాలు, మాజీ వార్డ్ మెంబెర్ బై రాముడు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కుంటిపిల్ల రాముడు, డి.భాస్కర్, జి.నాగ రాజు, నాయకులు మద్దని సాయిరాం, వంగూరి రామకృష్ణ, స్వామి, ముచ్చపోతు శంకర్, ఓర్స్ సుల్తాన్, మద్దని వెంకటయ్య మద్దని సుల్తాన్, గ్రామ రైతులున్నారు.



తపాలా సేవలు సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా తపాలా అధికారి సృజన్ నాయక్

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

గ్రామీణ ప్రాంతాలలో వారికోసం ఇంటింటికి తపాలా సేవలు అందిస్తున్నామని నాగర్‌కర్నూల్ తపాలా అధికారి సృజన్ నాయక్ అన్నారు. మండల పరిధిలోని చంద్రకల్ గ్రామంలో మంగళవారం తపాలా పొదుపు పథకాలపై సిబ్బందితో కలిసి ఆయన ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి ఏదయినా ఒక పొదుపు ఖాతా ఉండేలా చూడాలని చేసుకోవాలన్నారు. పొదుపు ఖాతా వల్ల కుటుంబానికి రక్షణ ఉంటుందని అందుకొరకు ప్రతి ఒక్కరూ తపాల ఖాతాను తెరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తపాలా సహాయకులు జగన్ గౌడ్, బీపీఎంలు మల్లేష్, లిఖిత, గోపాల్, గ్రామ నాయకులు శ్రీనివాసరెడ్డి, విష్ణుచారి, బొల్లం బిచ్చన్న ఉన్నారు.

రెండవ భాగం ఉచిత పుస్తకాల పంపిణీ



నవతెలంగాణ-బిజినేపల్లి

మండల కేంద్రంలోని మండల విద్యాశాఖ కార్యాలయం నందు ఉచిత పాఠ్యపుస్తకాలను రెండవ భాగం విద్యాధికారి రఘునందన్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. మండలంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు పంపిణీ చేశారు. అదేవిధంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలో రాగిజావ, బెల్లం పంపిణీ చేస్తున్నట్లు ఉదయం 11గంటలకు సమయంలో విద్యార్థులకు ఈ జావా ఆహారంగా ఇవ్వనున్నట్లు విద్యాధికారి తెలిపారు. గుడ్డు ఇవ్వని రోజులలో ఈ జావాను ఇస్తామని చెప్పారు. కార్యక్రమంలో మురళీకృష్ణ, మిద్దె బాలయ్య, తిరుపతయ్య, ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలని ధర్నా



నవతెలంగాణ-వెల్దండ

వెల్దండ బీసీ వసతి గృహంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని, నాణ్యమైన భోజనం అందించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం వసతి గృహ విద్యార్థులు పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో శ్రీశైలం-హైదరాబాద్ జాతీయ రహదారి పై ధర్నా నిర్వహించారు. హాస్టల్ వార్డెన్ స్థానికంగా ఉండకపోవడంతో పాటు వసతి గృహ నిర్వహణ పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ పాఠశాలలు బందు పెట్టి వసతి గృహంలో నిరసన వ్యక్తం చేయడంతో పాటు రహదారిపై ధర్నా నిర్వహించారు. సమస్యలు పరిష్కారానికి జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి కాజా నజీమ్ అలీ హామీ మేరకు ధర్నా విరమించారు. అనంతరం వసతి గృహానికి వచ్చిన ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డికి విద్యార్థుల ఆధ్వర్యంలో పీడీఎస్‌యూ నాయకులు పలు సమస్యల పరిష్కారానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకులు సంతోష్ మాట్లాడుతూ వెల్దండ బీసీ హాస్టల్లో నాణ్యమైన భోజనం అందించాలని, మినరల్ వాటర్ ఏర్పాటు చేయాలని, హాస్టల్‌కు పెయింటింగ్ వేయించాలని, కలెక్టర్ స్పందించి సమస్యలన్నీ పరిష్కరించాలని, హాస్టల్ వార్డెన్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు రాహుల్, పవన్, నితిన్, శుక్లాల్, రామ్ హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి చేయూత..

- నీటి సమస్య పరిష్కారానికి కృషి

ఊరుకొండ : మండల పరిధిలోని ఊరకొండ పేట శ్రీ ఆంజేయస్వామి దేవాలయం లో మంగళవారం శ్రీ సాయి బాలాజీ బోర్‌వెల్ కల్వకుర్తి వారు డీజిల్ ఖర్చులు తీసుకొని ఆలయానికి తూర్పు భాగా న గల పాత బోర్‌ను రీ బోరింగ్ (ప్లేసింగ్) ఉచితంగా చేసి భక్తుల తాగు నీటి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని ఆయా సిబ్బంది అన్నారు. శ్రీ సాయి బాలాజీ బోర్వెల్ కల్వకుర్తి వారు ఆలయ అభివృద్ధికి పాటుపడుతున్నారని వారికి ఆలయ సిబ్బంది, స్వామి వారి భక్తులు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.





డ్వాక్రా మహిళలకు..
వడ్డీ లేని రుణాలు ఇవ్వాలి : ఐద్వా

నవ తెలంగాణ - నారాయణపేట

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని, డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలు ఇవ్వాలని అఖిల భరత ప్రజా తంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా నాయకురాలు సప్రీన్ డిమాండ్ చేశారు. నారాయణపేటజిల్లా దామరగిద్ద మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఐద్వా ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్యగౌడ్‌లు హాజరై మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో డ్వాక్రా మహిళలకు పావలా వడ్డీ రుణాలు ఇచ్చి తీర రూపాయి పా వలా వడ్డీ వసూలు చేశారని, దామరగిద్ద మండలానికి రూ. 6కోట్ల వడ్డీ డబ్బు లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని కల సందర్భంగా ఇచ్చినా హామీలు ప్రతి మహిళకు రూ.2,500 చేయుత పెన్షన్ రూ.4 వేలు ఇవ్వాలని, అర్హులైన వారికి ఇండ్లు, పెన్షన్, రేషన్ కార్డులు, ఇవ్వా లని డిమాండ్ చేశారు. వీవోఏ లకు కనీసవేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ప్రతి మహిళకు ఇన్సూరెన్స్ వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీ ల్దార్ కార్యాలయ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండలకార్యదర్శి జోషి, మహిళా సంఘం నాయకురాళ్లు నారాయణమ్మ, దానమ్మ, ఆశమ్మ, పూష్ప, సాయమ్మ, నిజాంబి, కాశమ్మ, నాజియా, శివకుమార్, రామకృష్ణ,అరుణ్, వెంకటప్పలు పాల్గొన్నారు.

బ్యాంకు లావాదేవీలకు వచ్చే కస్టమర్లు
అప్రమత్తంగా ఉండాలి : సీఐ



నవతెలంగాణ - నారాయణపేట

ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. మంగళవారం నారాయణపేట సీఐ శివశంకర్ ఆధ్వర్యంలో ఎస్ఐ వెంకటేశ్వర్లు, పోలీసు సిబ్బంది కెనరా బ్యాంక్, ఎస్బీఐ లావాదేవీలకు వచ్చే కస్ట మర్లు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవగాహన కార్యక్రమం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా సీఐ,ఎస్ఐలు మాట్లా డుతూ బ్యాంకులలో, ఏటీఎం ల వద్ద ప్రతిరోజు లావాదేవీలు జరప డానికి వచ్చే కస్టమర్లు, ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని, అధిక మొత్తం లో డబ్బులు డ్రా చేసే సమయంలో, తీసు కొని వెళ్లే సమయంలో ఏమరపాటుగా ఉండరాదని, తగు జాగ్రత్తలు పాటిం చాలని సూచించారు. ఏటీఎం లో డబ్బులు డ్రా చేసే సమయంలో కొత్త వ్యక్తుల కు ఏటీఎం కార్డ్ ఇవ్వరాదని, అపరిచిత వ్యక్తులు చెప్పే మాటలను నమ్మరాదని, ప్రస్తుత కాలంలో బ్యాంకుల వద్ద దొం గలు అధిక మొత్తంలో లావాదేవీలు జరిపే వారిపై మాటు వేసి ఎక్కువ మొత్తం లో డబ్బు లు తీసుకుపోయే సమ యంలో వెంట ఫాలో అయి మార్గమధ్యలో ఎక్కడైనా ఆపి అందరు చూ స్తుండగానే రెప్పపాటు కాలంలోనే దొంగతనాలు చేసి తప్పిం చుకోని వెళ్లడం జరుగుతుందని అన్నారు. అలాంటి దొంగతనాలకు చెక్ పెట్ట డానికి బ్యాంకుల వద్ద ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, బ్యాంకుల వద్ద నెంబర్ ప్లేట్ లేని వాహనాలు ఉంటే వాటిని సీజ్ చేయడం జరుగుతుందని, బ్యాంకుల వద్ద నిఘా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

తహసీల్దార్‌కు వినతి



నవతెలంగాణ - గట్టు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము చేపట్టిన కుల గణన సర్వే పారదర్శకంగా చేపట్టాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ గట్టు మండల అధ్యక్షుడు బలిగేర ఏసన్న ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ సరితరాణికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గట్టు మండలంలో బీసీ, బీ గ్రూపులోని కురువ కులానికి చెందిన వారు ఎస్సీలమని మాదాసి కురువ, మాదారి కురువలమని తప్పుడు సమాచారం ఇచ్చే వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో అప్పటి కలెక్టర్ పీకే. శ్రీదేవి ఈ ప్రాంతంలో మదాసి కురువ, మదారి కురువలు లేరని ప్రొసీడింగ్స్ ఇవ్వలేదన్నారు. అప్పటి కలెక్టర్ టీ.కే.శ్రీదేవి స్వయంగా ఈ ప్రాంతంలో పర్యటించి మాదాసి కురువ, మాదారి కురువలు లేరని అట్టి సర్టిఫికెట్స్ తీసుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అట్టి సర్టిఫికెట్స్‌ను రద్దు చేయాలని అధికారులకు ఆదేశాలు, జీవో జారీ చేశారని పేర్కొన్నారు. అక్రమంగా తీసు కొచ్చిన జీవో నెంబర్.19 ను రద్దు చేయాలని కోర్టులో కేసు వేసినట్లు ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. అట్టి కేసు విచారణలో ఉందని, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కొన్ని ప్రాంతాలలో మాత్రమే మాదాసి, మాదారి కురువలు ఉన్నారని, వారి జీవన స్థితి గతులు వేరని, వీరు నివాసం కొండ గుహల్లో నివసిస్తూ సంచార జాతులుగా ఉన్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టి కుల గణన సర్వే అధికారులు ప్రత్యేక దృష్టి సారించి కులగణన సర్వే పార దర్శకంగా చేపట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బెంగుళూర్ ప్రభాకర్, సుదర్శన్, పెద్ద సామేలు, రాజు ఇందువాసి, భీమన్న, సుందరాజు, హనుమంతు, రాములు, పెంచికలపాడు మాజీసర్పంచ్ తాయప్ప, భీమన్న, గోకారి పాల్గొన్నారు.

నవతెలంగాణ - ధరూర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము చేపట్టిన కులగణన సర్వే పారదర్శకంగా చేపట్టాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జీ గువ్వల దిన్నెజంబయ్య మాదిగ అధ్వర్యంలో మంగళవారం కేటీదొడ్డి మండలకేంద్రంలో స్థానిక తహసీల్దార్ సాయిదాబేగంకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని బీసీ (బీ) గ్రూపులోని కురుబ కులానికి చెందిన వారు ఎస్సీలమని,మాదాసి కురువ, మాదారి కురువలమని తప్పుడు సమాచారం ఇచ్చే వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో తాయప్ప,ఏసన్నహన్మంతు రాజు నర్సిములు, దేవదాస్ నర్సింహులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పొదుపు ఖాతా పుస్తకాలను..
తనిఖీ చేసుకోవాలి

- ఎస్. విజయజ్యోతి

నవతెలంగాణ - గట్టు



మండలంలోని మాచర్ల ఉపతపాలా కార్యాలయంలో పొదుపు ఖాతాల తనిఖీ లో భాగంగా తపాలా శాఖలో అన్ని రకాల పొదుపు ఖాతా లను మాచర్ల గ్రామ ప్రజలు తపాలా కార్యాలయంలో తెరిచిన ఎస్బీ, సుకన్య, ఎం.ఐ.ఎస్, టీ.డీ, మహిళా సమ్మన్ సర్టిఫికెట్ తదితర ఖాతాల పుస్తకాలు తపాల కార్యాల యానికి తీసుకొచ్చి తనిఖీ చేయించు కోవాలనితపాల శాఖ ఉమ్మడి జిల్లా పర్యవేక్షకురాలు ఎస్. విజయ జ్యోతి సూచిం చారు. కార్యక్రమంలో ఎల్ సైదా నాయక్, తపాల శాఖ సహాయ పర్యవేక్షకుడు గద్వాల్, కే. వంశి, తపా లా అధికారి మహబూబ్‌నగర్ తూర్పు విభాగం, మధుసూదన్ రెడ్డి ఎస్పీఎం పోస్ట్ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నారాయణపేట

బుధవారం | నవంబర్ 13, 2024 | www.navatelangana.com

కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసన

నవతెలంగాణ - నారాయణపేట



వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచెర్ల గ్రామంలో సోమవారం నిర్వహించిన గ్రామసభలో కలెక్టర్, రెవెన్యూ ఉద్యోగులపై జరిగిన దాడీని ఖండిస్తూ వివిధ శాఖల అధికారులు నారాయణపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట మంగళ వారం నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టీజీఓ రాష్ట్రనాయకులు రామకృష్ణ మాట్లా డుతూ ప్రజలసమస్యల పరిష్కారనికి నిరంతరం కృషి చే స్తు న్న ఉద్యోగులపై దాడీ చేయడం సరైనది కాదని అన్నారు. ఇలాంటి సంఘటనలు రాష్ట్రంలో ఎక్కడ కూడా పునరావృతం కాకుండా దాడీకి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆర్.డీఓ. రాంచందర్ నాయక్, డీ.పీ.ఆర్.ఓ. ఎంఏ రషీద్, తహసీల్దార్ బక్క శ్రీను, పీ.ఆర్. టీ.యూ. జిల్లా అధ్యక్షులు వై.జనార్దన్ రెడ్డి, టీఎన్జీవో నేతలు, తహసీల్దార్లు , కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్ - 3 పరీక్ష నిర్వహణకు ..
పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్

నవతెలంగాణ - నారాయణపేట

గ్రూప్ -3 పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో ఈ నెల 17 ,18 తేదీలలో జరగబోయే గ్రూప్ 3 పరీక్షలకు సంబంధించి శిక్షణ సమావేశం మంగళవారం నిర్వహి ం చారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ నారా యణ పేట జిల్లాలో గ్రూప్ 3 పరీక్షకు 13 సెంటర్లు ఏర్పాటు చేసి నట్లు, 4,200 మంది అభ్యర్థులు పరీక్ష రాయబో తున్నట్లు తెలిపారు. డిపార్ట్మెంటల్ అధికారులు 14,ఫ్లై యిం గ్ స్క్వాడ్స్ టీం 4, ఐడెంటిఫికేషన్ అధికారులు 45, రూట్ ఆఫీ సర్స్ 4, చీఫ్ సూపరింటెండెంట్స్ 13 మంది, తెలం గాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో జరిగే గ్రూప్ 3 పరీక్ష నిర్వహణ కొరకు చీఫ్ సూపర్డెంట్లు, డిపా ర్ట్మెంటల్ ఆఫీసర్స్ అబ్జర్వర్‌లు ముఖ్య పాత్ర పోషిం చను న్నట్లు తెలిపారు. చీఫ్ సూపర్డెంట్ లు తమ యొక్క సెంటర్ నందు పరీక్ష నిర్వహణకు కావలసిన మౌలిక సదుపా యాలైన, తాగునీరు, విద్యుత్తు, ఫ్యాన్లు, సీసీ కెమెరాలు, శానిటైజేషన్ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలు పరీక్షా కేంద్రాలను నిరంతరం పర్యవేక్షణ చేస్తు ఉండాలని, సెంట ర్‌కు మూడు కిలోమీటర్ల పరిధిలోని జిరాక్స్ సెంటర్లను మూ సి ఉంచా లన్నారు. పోలీస్ సిబ్బంది పరీక్ష కేంద్రం చుట్టు పక్కల 144 సెక్షన్ విధించాలని, సెంటర్ చుట్టుపక్కల ఇలాంటి వాహనాలు నిలపకుండా పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్ష కేంద్రంలో బయోమెట్రిక్ సిబ్బందిని నియమించాలని అన్నారు. విద్యుత్ శాఖ సిబ్బంది పరీక్ష కేంద్రాలలో విద్యుత్తు సరఫరాకు అంతరాయం లేకుండా





చూడాలని సూచించారు. ఆర్టీసీ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రూప్-3 పరీక్ష రాయబోయే అభ్యర్థులకు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా అదనపు బస్సులను ఏర్పాటు చేయాలన్నారు. ఆరోగ్యశాఖ సిబ్బంది పరీక్ష కేంద్రాల వద్ద ఏఎన్ఎం ,ఆశా వర్కర్ లతో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లోకి ఏ ఒక్కరిని ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్ ఫోన్లను అనుమతించకూడదని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అధికారులు, ఆర్.డీ.ఓ. రాంచందర్ నాయక్, తహసీల్దార్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్ చీఫ్ సూపరింటెండెంట్లు, ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పక్కాగా సర్వే నిర్వహించాలి ..

జిల్లా కేంద్రంలోని 4, 5 వార్డులలో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటి సర్వేను కలెక్టర్ సిక్తా పట్నాయక్ మంగళ వారం పరిశీలించారు. ఎలాంటి అవాంతరాలు లేకుండా సమగ్ర ఇంటింటి సర్వే కొనసాగుతోందని, జిల్లా కేంద్రంలోని గాంధీ నగర్, మొనప్ప గుట్ట లో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి సమాచారం సేకరిస్తున్న తీరు, నిర్ణీత ఫారంలో కోడ్ ల వారీగా వివరాలు నమోదు చేస్తున్న విధానాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వేను పక్కాగా చేపట్టాలన్నారు. ఎలాంటి అనుమానం లేకుండా ప్రజలు సర్వేలో భాగస్వాములు కావాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా ఇండ్లను ఎన్యుమరేషన్బ్లాక్ లుగా విభజించి,150 ఇండ్లకు ఒక ఎన్యుమరేటర్ ను, 10 మంది ఎన్యుమరేటర్లకు ఒక సూపర్వైజర్ ను నియమించామన్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ సునీత, సూపర్ వైజర్ (టిపిఓ) కిరణ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ - నారాయణపేట

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి అన్నారు.నారాయణపేట మండలంలోని ఎక్లాస్ పూర్ గ్రామానికి చెందిన శబరి మహిళా సంఘం సభ్యులు బోంప్లే, తేజస్విని, సబిత, మంజుల, బసమ్మలు జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ దగ్గర గల చిన్నపిల్లల ప్రభుత్వ ఆసుపత్రి పక్కన ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను మంగళవారం స్థానిక ఎమ్మెల్యే ప్రారంభించారు. మహిళా సంఘం సభ్యులు ఎమ్మెల్యేకు పూల బొకే తో స్వాగతం పలికారు. అనంతరం శాలువాతో సన్మానించారు. ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా శక్తి క్యాంటీన్ ను నారాయణపేట జిల్లా కేంద్రంలో ప్రారంభించేందుకు ముందుకు వచ్చిన ఎక్లాస్ పూర్ గ్రామ శబరి మహిళా సంఘం సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. క్యాంటీన్ ను ప్రారంభించేందుకు ఎంత బ్యాంకు లోన్ తీసుకున్నారని ఎమ్మెల్యే ఆ సంఘం సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఆ సంఘం సభ్యులు కలిసి తమ వాటా ధనం కింద రూ.1.50 వేలు వేసుకుని, శ్రీనిధి, బ్యాంకు ద్వారా రూ.7 లక్షలు రుణం తీసు



కుని మొత్తం రూ.8.50 లక్షలతో మహిళా శక్తి క్యాంటీన్‌ను ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యేకు వివరించారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో ప్రారంభించిన మొదటి ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ఇదేనని, జిల్లాలోనిమిగతా ప్రాంతాలలో క్యాంటీన్లకు ఈ క్యాంటీన్‌ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఈ క్యాంటీన్ ద్వారా నాణ్యతతో కూడిన ఆహారాన్ని అందించాలని సూచించారు. క్యాంటీన్ నిర్వాహకులు ఇచ్చిన మిఠాయిలు తిన్న ఎమ్మెల్యే చాలా బాగున్నాయని, మళ్ళీ అవసరమైతే ఆర్డర్ ఇస్తామని, క్యాంటీన్ నిర్వాహకుల ఫోన్ నెంబర్ తీసు కోమని ఎమ్మెల్యే పీ.ఏకు తెలిపారు. క్యాంటీన్ ద్వారా మంచి లాభాలు పొంది మీరు ఆర్థికంగా ఎదగాలన్నారు.



క్యాంటీన్ ఆర్థిక లావాదేవీల గురించి తనకు అప్పుడప్పుడు సమాచారం ఇవ్వాలని ఎమ్మెల్యే మహిళా సంఘం సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గందె అనసూ య, మార్కెట్ చైర్మన్ సదాశివరెడ్డి, డీఆర్డీఏ మొగు లప్ప, అసిస్టెంట్ డీఆర్‌డీఏ అంజయ్య మున్సిపల్ కమిషనర్ సునీత, కౌన్సిలర్లు సలీం, మహేష్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్ష ,కోశాధికారి చంద్రకళ, లక్ష్మి, డీఆర్డీఏ ఏపీఎంలు, సీసీలు, కాంగ్రెస్ నాయకు లు బండి వేణుగోపాల్, గందె చంద్రకాంత్, కోట్ల రవీందర్, కుర్వ మనోజ్, వెంకు గౌడ్, మాజిద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ - నారాయణపేట

గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు ఐకెపి కేంద్రాల ద్వారా జరగాలని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ వానాకాలం వరి ధాన్యం కోతలు కోస్తున్నందున ఐకేపీ కేంద్రాలను వెంటనే కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు. గ్రామాలలో ఐకేపీ కేంద్రాల ద్వారా కొనుగోలు చేయడం వల్ల రైతులకు అందుబాటులో ఉండి దాన్యం సేకరించడానికి అనువుగా ఉంటుందని అన్నారు. కొన్ని కేంద్రాలలో పీఏసీఎస్ కు ధాన్యం సేకరణకు అనుమతులు ఇచ్చారు.. కాని వారికున్న సిబ్బందిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం కేటాయించాలన్నారు. ఐకేపీ కేంద్రాలకు ఇవ్వడం వలన మహిళా సమాఖ్యలకు నిధుల సేకరణ కూడా జరుగుతుందన్నారు.



గ్రామ ,మండల సమాఖ్యాలు నిధుల కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, మహిళలకు ప్రభుత్వంఉపాధి చూయించడం జరుగుతుందన్నారు.ప్రభుత్వం వరిదాన్యం కొనుగోలును ఐకేపీ సెంటర్లకు ఇచ్చేవిధంగా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యేను కోరారు.ఎమ్మెల్యే సెంటర్లు ఇవ్వడానికి ఎలాంటి అభ్యంతరాలు లేవు తప్పకుండా ఐకేపీ లకు ఇచ్చే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో ప్రజాసంఘాలనాయకులుశివకుమార్,అరుణ్,వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

పోటీలు విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంపొందిస్తాయి : ఎంఈఓ

నవతెలంగాణ - మల్దకల్

పోటీలు విద్యార్థులలో పోటీ తత్వాన్ని పెంపొం దిస్తాయని ఎంఈఓ సురేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నడిగడ్డ తెలంగాణ సోషల్ ఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయి ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ సురేష్ హాజరై మాట్లాడుతూ ఉపన్యాస పోటీల ద్వారా విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, పోటీ వాతావరణం అలవాటు పడుతుందని, పరీక్షలు అంటే భయం పోతుందని అన్నారు. ఎన్ టీ ఎస్ ఎఫ్ వారు ప్రతి సంవ త్సరం ఉపన్యాస పోటీలు, టాలెంట్ టెస్ట్ ద్వారా విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీస్తున్నారని,జిల్లాలో విద్యాసంబదిత మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.



మండల స్థాయి ఉపన్యాస పోటీల్లో మొదటి బహుమతి స్పందన జెడ్పీహెచ్ఎస్ బిజ్వారం, ద్వితీయ బహుమతి మంజుల జెడ్పీహెచ్ఎస్ మల్దకల్ నిలిచారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ తెలంగాణ సోషల్ ఫోరం అధ్య క్షులు పాల్వాయి లక్ష్మీనారాయణ , పాఠశాల ఉపాధ్యాయులు జాకీర్ హుస్సేన్, విష్ణు, గోవింద్, రాజేశ్వర్ రెడ్డి, జ్యోతి, పద్మ, నాగేశ్వరరావు, ప్రదీప్, విష్ణు, రేణుక తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వాసవీ సేవా సమితి.. తొమ్మిదవ వార్షికోత్సవం

నవతెలంగాణ - మల్దకల్

వాసవీ సేవా సమితి తొమ్మిదవ వార్షికోత్సవం త్యాగరాయకర సభలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సౌత్ ఇండియన్ సినీనటి కవిత దశరథ్ , మా మూవీ అసోసియేషన్ ఈసీ మెంబర్ పసుపునూరి శ్రీనివాస్, దర్శకత్వం తలాడి సాయి కృష్ణ మాట్లాడుతూ వాసవి సేవా సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ పూరి సురేష్ శెట్టి పేదల కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. విద్యా, వైద్య పరంగా కరోనా టైంలో కూడా ఆనందయ్య చేస్తున్న కార్యక్రమాలు చాలా సంతోషకరమన్నారు. డబ్బు ఉన్నవారు సేవ చేయలేరు సేవ చేయాలనుకునే వారికి డబ్బు ఉండదు మరి ఇలాంటి పరిస్థితుల్లో డాక్టర్ పూరి సురేష్ శెట్టి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా మధ్యతరగతి ఆర్యవైశ్యులు గ్రామీణ ప్రాంతాల ఆర్యవైశ్యులను దృష్టిలో ఉంచుకొని కార్పొరేట్ హాస్పిటల్స్ లో వారితో మాట్లాడి శ్రీ వాసవి సేవా సమితి కార్డు ఉన్నవారికి రాయితీ ఇవ్వడం చాలా సంతోషకరం అని, ఇలాంటి వ్యక్తులకు ఆర్థిక స్తోమత ఉన్నవారు సహకరించాలని కోరారు. మండలం కేంద్రంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి సంఘం వాసవి సేవా సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ పూరి సురేష్ శెట్టికి మల్దకల్ మండల ఆర్యవైశ్య సంఘం నుంచి కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సేవ కార్యక్రమాలు మున్ముందు ఇంకా ఎన్నో చేయాలని , ఆ వాసవీ మాత కరుణాకటాక్షాలు ఆయనపై ఎల్లవేళలా ఉండా లని మల్దకల్ మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో నరహరి ఆనందు అంజయ్య స్వామి , సామా శ్రీనివాసు , టీమా వేణుగోపాలు, కరుణాకర్ , తెలంగాణ భాష సంస్కృతిక విభాగం సభ్యులు బడే సాబ్ , వివిధ జిల్లా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలలో ..
గిరిజన గురుకులం విద్యార్థుల ప్రతిభ



నవ తెలంగాణ - ధన్వాడ

స్థానిక కొండాపూర్ గిరిజన గురుకులంలో చదువుతున్న నెట్ బాల్ క్రీడాకారులు నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ క్రీడా ప్రాంగణంలో ఈ నెల 7 నుంచి 9 వరకు జరిగిన 3 వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ నెట్ బాల్ ఫాస్ట్ 5 పోటీలలో బాలుర ఛాంపియన్స్ గా నారాయణ పేట్ జిల్లా జట్టు తరపున 8 మంది క్రీడాకారులు రెండవ స్థానం సాధించిన మహబూబ్‌నగర్ జిల్లా జట్టు తరపున ఐదు మంది క్రీడాకారులు , 8 నుంచి10 వరకు జరిగిన 7వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాలుర విభాగంలో రెండవ స్థానం నిలిచిందని నారాయణపేట జిల్లా జట్టు తరపున 8 మంది క్రీడాకారులు మొదటి బహుమతి సాధించిన మహబూబ్‌నగర్ జిల్లా జట్టు తరపున ఐదు మంది క్రీడాకారులు పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి ఈ విజయాలలో కీలక భూమిక ప్రదర్శించి ఛాంపియన్షిప్ గా నిలిచారని కొండాపూర్ గిరిజన గురుకులం స్పోర్ట్స్ అకాడమీ చైర్మన్ ప్రిన్సిపాల్ రాజారాం, పీడీ కోచ్ డా.రామ్మోహన్‌గౌడ్ తెలిపారు ఈ విజయంపట్ల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, సాంబయ్యానాయక్, పీ ఈ టీ ఆంజనేయులు, ఉపాధ్యాయులు , విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

టీపీటీఎఫ్ జిల్లా కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ - నారాయణపేట



జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్లో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) జిల్లా జనరల్ కౌన్సిల్ సమావేశం మంగళవారం జిల్లా అధ్యక్షులు దేవేందర్ అధ్యక్షతన నిర్వహించారు. గత రెండు సంవత్స రాలుగా టీపీటీఎఫ్ నిర్వహించిన ఉద్యమ కార్యక్రమాలను సమీక్షించుకొని విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ విద్యారంగ పటిష్టతకై భవిష్యత్ కార్యాచరణ రూపకల్పనకై రాబోవు రెండు సంవత్సరాలకు నూతన కమిటీని ఎన్నుకోవడానికి ఈ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. గత కార్యక్రమాలపై ప్రధాన కార్యదర్శి రెడ్డప్ప నివేదికను ప్రవేశపెట్టగా నివేదిక ఆమోదం అనంతరం నూతన కమిటీని ఎన్నకున్నారు. నూతన జిల్లా అధ్యక్షులుగా దేవేందర్ ప్రధాన కార్యదర్శిగా రెడ్డప్ప ఉపాధ్యక్షులుగా కే.మాధవి, దశరథ్, వాలియ నాయక్, కార్యదర్శులు గా రమేష్, అబ్దుల్ ఖాదర్, హుస్సేనప్ప లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కౌన్సిల్ సమావేశానికి ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నారాయణమ్మ హాజరై కౌన్సిల్ సమావేశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగా పటిష్టతకు టీపీటీఎఫ్ రాజీలేని పోరాటం చేస్తుందని ఉపాధ్యాయ సంక్షేమం సామాజిక సమస్యల పరిష్కారం కోసం టీపీటీఎఫ్ కృషి చేస్తుందన్నారు. సమస్యల సాధనకు ఉపాధ్యాయ లోకం ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీ పెరుగుతున్న ధరలను దృష్టిలో పెట్టుకొని మెరుగైన పీఆర్సీ ని వెంటనే ప్రకటించాలని, పెండింగ్లో ఉన్న నాలుగు డీఏలను తక్షణమే రిలీజ్ చేయాలని 317 జీవోపై ఏర్పడిన క్యాబినెట్ సబ్ కమిటీ రిపోర్టును బహిర్గతం చేసి బాధి తులకు న్యాయం చేయాలని నూతన జాతీయ విద్యా విధానం 2020 ని రాష్ట్ర ప్రభుత్వం త్యజించాలని ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధనకు రాష్ట్ర ప్రభుత్వం చిత్త శుద్ధితో కృషి చేయాలని ఉపాధ్యాయ సంఘాల తో చర్చించిన తర్వాతనే పాఠ శాలల పాఠశాలల విలీన ప్రక్రియపై ముందుకు వెళ్లాలని తీర్మానించారు. సమావేశంలో టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నారాయణమ్మ, సీనియర్ నాయకులు రామకృష్ణ, దశరథ్, భరత్ కుమార్, అధ్యక్షులు దేవేందర్, ప్రధాన కార్య దర్శి రెడ్డప్ప, ఉపాధ్యక్షులు మాధవి, హనుమ దాస్, బి.రామకృష్ణ, కే.గోపాల్, కార్యదర్శులు రమేష్, అబ్దుల్ ఖాదర్, ఉదయ్ కుమార్, అశోక్, ఆడిట్ కమిటీ కన్వీనర్ గజలప్ప, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శ

నవతెలంగాణ - ధరూర్

గద్వాల నియోజకవర్గం కేటీదొడ్డి మండల కేంద్రానికి చెం దిన కొండయ్య మృతి చెం దాడు. ఈ విషయం తెలుసుకున్న జెడ్పీ మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ సరితమ్మ ఆదేశానుసారం కేటీదొడ్డి మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాతపాలెం ఆనంద్ గౌడ్, టీపీసీసీ గద్వాల నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ధరూర్ రవిలు బాధిత కుటుంబాన్ని పరామర్శించి, శ్రద్ధంజలి ఘటించారు. వీరి వెంట శేషాద్రి, గుంత బాయి శ్రీను,సురేష్, తిరుపతి, యర్సన్ దొడ్డి గోవింద్, జంగిలప్ప,మహబూబ్ తదితరులు ఉన్నారు.

పక్కాగా ప్రతి ఇంటిని సర్వే చేయాలి

• కలెక్టర్ బీ.ఎం సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లా వ్యాప్తంగా ప్రతి నివాస ప్రాంతంలోని ప్రతి ఇంటిలో సమగ్ర సర్వేను పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాల సేకరణ కోసం నిర్వహిస్తున్న సమగ్ర సర్వే తీరును సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా ఇప్పటి వరకు ఎన్ని ఇండ్లలో సర్వే పూర్తయిందని అడిగి తెలుసుకున్నారు.ఏవైనా సమస్యలుంటే తహసీల్దార్‌లు, మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లు పూర్తి బాధ్యతతో తప్పులు దొరలకుండా ప్రతిరోజు లక్ష్యం మేరకు సర్వే నిర్వహించాలన్నారు. రోజు వారీగా నిర్వహించిన సర్వే వివరాలను సాయంత్రం ఐదు గంటల తర్వాత అప్డేట్ చేయాలని సూచించారు.గ్రామాలలో ఏ ఒక్క కుటుంబాన్ని వదలకుండా సర్వే నిర్వహించేందుకు ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు.ముఖ్యంగా ప్రజాప్రతినిధుల ఇళ్లకు తప్పనిసరిగా వెళ్లి సర్వే నిర్వహించాలని అన్నారు.సర్వే నిర్వహణ అనంతరం సేకరించిన డేటాను అప్డేట్ చేసేందుకు కంప్యూటర్ ఆపరేటర్లను సమకూర్చుకోవాలని సూచించారు. ఇప్పటివరకు జిల్లాలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రశాంతంగా సర్వే నిర్వహించడం జరుగుతుందని ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస రావు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్ లు, ఎంపీఓ లు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

వరిధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

• కలెక్టర్ బీ.ఎం సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఇటిక్యాల మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులు ఆరబోసిన ధాన్యాన్ని పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రానికి రానున్న ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు నిర్వహణకు సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. కలెక్టర్ స్వయంగా తేమ శాతాన్ని డిజిటల్ తేమ మీటర్ ద్వారా టెస్ట్ చేశారు. ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు తేమ శాతాన్ని చెక్ చేయడంతో పాటు తాలులేకుండా చూసుకోవాలని సూచించారు. రైతులకు సన్న రకాల ధాన్యానికి క్వింటాలుకు రూ. 2320/- తో పాటు రూ. 500 బోనస్ మొత్తం కలిపి రూ. 2,820/- ఇవ్వనున్న వివరాలు తెలిపే విధంగా చార్ట్‌ను రూపొందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో తప్పనిసరిగా ప్యాడీ క్లీనర్, గన్నీ బ్యాగులు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన వివరాలను ఓపీఎంఎస్‌లో నమోదు చేయాలని సూచించారు. తూకం చేసిన ధాన్యం సంచులను వెంటనే రైస్ మిల్లర్లకు తరలించే విధంగా ట్రాన్స్ పోర్ట్ సౌకర్యం ఏర్పాటు చేసుకోవాలని కేంద్రం నిర్వాహకులకు సూచించారు. ధాన్యం కొను గోలు ప్రక్రియ పూర్తి స్థాయి లక్ష్యానికి అనుగుణంగా సాఫీగా సాగేలా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి స్వామి కుమార్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ విమల, అడిషనల్ డీఆర్డీవో నర్సింహులు, సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.


వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ - గట్టు

మండలకేంద్రంలో సింగిల్ విండో కార్యాలయం ఆలూరు గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాలను మార్కెట్ చైర్మన్ కుర్వ నల్ల హనుమంతు, సింగల్ విండో చైర్మన్ చైర్మన్ క్యామా వెంకటేష్, డీసీఓ శ్రీనివాస్, తహసీల్దార్ సరితారాణి ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు.. వరి రైతులకు గిట్టుబాటు ధర అందించాలనే ఉద్దేశంతో సింగిల్ విండో ఆధ్వర్యంలో మండలంలోని ఆలూర్, గట్టు గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు గట్టు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు క్యామ వెంకటేశ్వర్లు అన్నారు. సన్న రకం వరిధాన్యం కు ప్రభుత్వ కనీస మద్దతు ధర రూ.2320/- అలాగే రూ.500 బోనస్ 3 మూడురోజులలో అందించ నున్నట్లు తెలిపారు. దొడ్డురకం వరి ధాన్యానికి రూ.2300/- నిర్ణయించిందని, రైతులు తమ వరి ధాన్యాన్ని కొనుగోలు కొనడానికి తెచ్చే సమయంలో పట్టాదారు పాస్ బుక్కు, బ్యాంకు పాస్ బుక్కు, ఆధార్ కార్డు, జిరాక్స్ కాపీలు వ్యవసాయ విస్తరణ అధికారి జారీ చేసిన పంట ధ్రువీకరణ పత్రం తీసుకొని రావాలని కోరారు. వరి ధాన్యం ఆరబెట్టుకొని సెంటర్‌కు తీసుకురావాలని, 17శాతం లోపు తేమ ఉండాలని, తాలు, దుమ్ము లేకుండా తమ వరి పంటను కొనుగోలు కేంద్రానికి తీసుకు రావాల్సి ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పీ. రామకృష్ణారెడ్డి , జీ. మోహన్‌గౌడ్ , నర్సన్ గౌడ, ఆనంద్ గౌడ , జీ బజారి అలీబెంచి రాజప్ప,గాజుల సంతోష్ , పుగ్యాల తిమ్మయ్య, రఘు, కుమార్ శెట్టి, సుధాకర్‌గౌడ్, గువ్వా తిమ్మప్ప పెట్రోల్ నాగయ్య స్వామి ఇటికీ ఆంజనేయులు మిస్త్రీ లక్ష్మణ, బోజయ్య , రంగస్వామి , సోంపురం తిమ్మప్ప, చిట్టయ్య, వాహబ్ ,హోటల్ శివ, వడ్డే నర్సింలు, తిరుమలేష్, వీరారెడ్డి , గువ్వల నర్సింహులు, ఆలూర్‌చిన్న బసప్ప , మాల ఈరన్న తిమ్మప్ప , రాముడు , డీలర్ తిమ్మప్ప డైరెక్టర్లు , సొసైటీ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మైలగడ్డ గ్రామంలో ..
అఖిల భారత మహిళా కాంగ్రెస్ సభ్యత్వ



నవతెలంగాణ - ధరూర్

గద్వాల నియోజకవర్గం కేటీదొడ్డి మండలం మైలగడ్డ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు.. మాజీ జెడ్పీ చైర్‌పర్సన్, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జీ సరిత తిరుపతయ్య, కేటీదొడ్డి మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాతపాలెం ఆనంద్‌గౌడ్ అధ్వర్యంలో అఖిల భారత మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.మహిళలు మొబైల్ యాప్ ద్వారా నమో దు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ధరూర్ రవి, ఎంపీటీసీ మహేష్, స్వామి, నాగేష్,చింతలన్న,ప్రవీణ్, గోవింద్,భాస్కర్,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - మల్దకల్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీ పీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు .. జెడ్పీ మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియో జకవర్గ ఇన్‌చార్జీ సరిత తిరు పతయ్య ఆదేశానుసారం మం డలం కుర్తి రావలచెర్వు గ్రామంలో మహిళా కాంగ్రెస్ మొబైల్ యాప్ ద్వారా సభ్యత్వ నమోదును కుర్తి రావలచెరువు కాంగ్రెస్ నాయకులు భగవంతు ఆధ్వ ర్యంలో మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా జిల్లా నాయకులు అల్వాల రాజశేఖర్ రెడ్డి, పెద్దొడ్డి రామకృష్ణ పాల్గొని మాట్లా డుతూ అడు గడుగునా మహిళలకు అడ్డం కులు సృష్టిస్తున్న సమాజంలో మహి ళలు సామాజిక, ఆర్థిక, రాజకీయంగా తమ హక్కులను సాధించుకోవాలనే లక్ష్యంతో అఖిల భారత మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహి స్తుందని అన్నారు. సభ్యత్వనమోదులో మహి ళలు, యువతులు పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ నాయకులు లక్ష్మన్న, ధనుంజయ, అలీ, వెంకటేశ్వరగౌడ్, మల్లప్ప, వైఎస్ కిష్టప్ప, చిన్న కిష్టప్ప నారా యణరెడ్డి, కరుణాకర్, మహేందర్, అగ్గి జయన్న తదితరులు పాల్గొన్నారు.



న్యాయ సేవలు పొందడంలో అందరు సమానమే

• జూనియర్ సివిల్ జడ్జీ మిథున్ తేజ



నవ తెలంగాణ - అలంపూర్

న్యాయ సేవలలు పొందడంలో అందరు సమాన మేనని జూనియర్ సివిల్ జడ్జీ మిథున్ తేజ అన్నారు. మంగళవారం అలంపూర్ జూనియర్ సివిల్ కోర్టులో న్యాయసేవల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా జడ్జీ మాట్లాడుతూ కోర్ట్ ల సేవలు ప్రతి ఒక్కరూ వినియోగించు కోవచ్చునని, ప్రస్తుత సమాజంలో కోర్టుల సేవలు ప్రతి ఒక్కరికీ అవసరమ వుతున్నాయని, న్యాయ సేవలు పొందడంలో అందరు సమానమైన హక్కులు కలిగి ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేష్ కుమార్, న్యాయవాదులు తిమ్మారెడ్డి, నారాయణ రెడ్డి, నాగరాజు యాదవ్, ఆంజ నేయులు, గజేందర్, ఈదుర్ బాషా, అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

భరోసా సెంటర్లతో మహిళలకు రక్షణ

• కలెక్టర్ బీ. ఎం సంతోష్,
ఎస్పీ శ్రీనివాసరావు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

భరోసా సెంటర్ ద్వారా మహిళలకు రక్షణ కల్పించడంతో పాటు వారికి అవసరమైన న్యాయం చేయడం జరుగుతుందని కలెక్టర్ బీ. ఎం. సంతోష్ అన్నారు. మంగళవారం గద్వాల పట్టణంలో నూతనంగా నిర్మించిన భరోసా సెంటర్ భవనాన్ని ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భరోసా సెంటర్ల ద్వారా మహిళలకు పూర్తి రక్షణ కల్పించే విధంగా సేవలు అందించడం జరుగుతుందన్నారు. మహిళలు, బాలికలపై జరిగే అత్యాచారాలు, అఘాయిత్యాలు, పోక్సో కేసులను ఈ సెంటర్‌తో బాధితులకు న్యాయం, ఆర్థిక సహకారం, సహకారం అందించి భరోసా కల్పిం చడం జరుగుతుందన్నారు. మహిళలు భరోసా సెంటర్ సేవలు, సదుపా యాలతో పాటు కేసు నమోదు లాంటి విష యాలపై అవగాహన పెంపొం దించుకోవాలని సూచించారు. జిల్లా కేంద్రంలో భరోసా సెంటర్ నిర్మాణానికి మెగా ఇన్ఫ్రా స్ట్రక్చర్ దాదాపు రూ.2.10కోట్లు సొంత డబ్బులు వెచ్చించడం చాలా గొప్ప విషయమని అన్నారు. అంతకుముందు ఎస్పీ, సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన గావించారు. ఈ సందర్భంగా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ భరోసా కేంద్రం బాధిత మహిళలు, పిల్లలకు న్యాయం జరిగేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. గద్వాలలో 2002లో భరోసా కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. భరోసా కేంద్రంతో పాటు షీ టీమ్స్ పనిచేస్తుందని బాధిత మహిళలు, బాలలకు ఒకే గొడుగు కింద పనిచేస్తాయన్నారు. భరోసా కేంద్రాలలో దేశంలోనే తెలంగాణ ముందంజలో ఉందన్నారు. ఉమెన్స్ వింగ్ ఆధ్వర్యంలో న్యాయ సలహాలు వైద్యం సైకా లజీ తదితర వాటిపై పనిచేస్తాయని అన్నారు. నిరాదరణకు గురైన మహిళలు, బాలలకు భరోసా కల్పించేందుకు గద్వాల, మహబూబ్ నగర్ జిల్లాలలో భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఫోక్సో కేసుల అనంతరం వారి విచారణ కోర్టులో న్యాయం జరిగే వరకు వారి బాగో గులు చూస్తారన్నారు. భరోసా కేంద్రంతో పాటు ఐసీడీఎస్ సఖి ఎన్జీవో వారికి బాధ్యత ఉంటుందన్నారు. ఇప్పటి వరకు 195 కేసులు నమోదు కాగా 158 ఫోక్సో కేసులు ఉన్నాయని అన్నింటికీ కౌన్సెలింగ్ ఇచ్చినట్లు తెలి పారు. 197 మంది బాధిత మహిళలకు రూ. 35 లక్షలు ఇప్పించి నట్లు తెలిపారు. బాధిత మహిళలకు పిల్లలకు 24/7 సేవలు అందిస్తుందన్నారు. మెగా కంపెనీ అసోసియేట్ జనరల్ మేనేజర్‌నాగరాజు మాట్లాడుతూ తెలంగాణలో ఇప్పటివరకు తమ సంస్థ ద్వారా నాలుగు జిల్లాలలో భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఒక్కొక్కటీ రూ.2.10 కోట్లతో నిర్మిం చినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు, అడిషనల్ ఎస్పీ గుణశేఖర్, జిల్లా సంక్షేమాధికారి సుధారాణి, పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

హామీలను అమలు చేయాలి : సీఐటీయూ



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

రాష్ట్ర ప్రభుత్వం ఐకేపీ వీఓఏలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీ.వీ నరసింహ డిమాండ్ చేశారు. తెలంగాణ ఐకేపీవీఓఏ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లాలోని అన్ని కలెక్టర్ కార్యాలయాల ఎదుట 48 గంటల ధర్నా కార్యక్రమాలకు పిలుపులో భాగంగా మంగళవారం గద్వాల కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అదనపు కలెక్టర్‌కు పలు డిమాండ్లతో కూడిన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా గ్రామ స్థాయిలో పని చేస్తున్న వీవోఏలకు గత ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారం గ్రామ సంఘం నుంచి రూ.3 వేలు, సెర్ప్ నుంచి రూ. 5 వేలు చెల్లించాల్సి ఉండగా గ్రామ సంఘాలకు ఆదాయం లేకపోవడంతో చెల్లించడం లేదని , అందుకని ప్రభుత్వం తక్షణమే శ్రీనిధి ఇన్సెంటివ్ తక్షణమే గ్రామ సంఘాలకు ఇవ్వాలని, తద్వారా వీవోఏలకు రావాల్సిన రూ.5000 జమ చేయడానికి వీలవుతుందని అన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో కనీస వేతనం రూ.20వేలు అమలు చేస్తామన్న హామీ ఆచరణలో అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా వేతనాలు ప్రతి నెల అకౌంట్లో జమ చేయాలని, ప్రమాద బీమా, ఆరోగ్య బీమా సెర్ప్ నుంచి ఐడీ కార్డులు ఇవ్వాలని కోరారు. అర్హులైన వీవోఏ లను సీసీలుగా ప్రమోషన్ కల్పించి సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని అన్నారు. ప్రతి గ్రామ సంఘానికి ల్యాబ్‌నెట్టు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీఓఏల సంఘం జిల్లా అధ్యక్షులు డ్యామ్ అంజి , జిల్లా నాయకులు సంఘాల తిమ్మప్ప, శీను, జయన్న, లక్ష్మన్న, తిరుమల కుమార్, భాస్కర్, సురేష్, చంద్రాములు, కృష్ణారావు, అపర్ణ, మంగమ్మ, తులసి, భాగ్యమా, కవిత, రాణి, సరస్వతి, రూతమ్మ, బీసమ్మ, షబానా, రేణుక, నవీన, చెన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను.. విడుదల చేయాలి : బీఆర్ఎస్వీ



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రభుత్వం వెంటనే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురవ పల్లయ్య డిమాండ్ చేశారు. మంగళవారం గద్వాల జిల్లా కేంద్రంలోని వాగ్దేవి, కొట్టం, శ్రీవిద్య జూనియర్ కళాశాలలలో బీఆర్ఎస్వీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలేజీ కమిటీల ఏర్పాటు లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆరు గ్యారెంటీలలో యువ వికాసం పథకం కింద ప్రతి విద్యార్థికి రూ.5 లక్షల విద్య భరోసా కార్డు ఏమైందని, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ ఎప్పుడు నిర్మిస్తారని ప్రశ్నించారు. అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ వేస్తామని నమ్మించి డీఎస్సీ అభ్యర్థులను నిండా ముంచారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి మండలంలో ఇంటర్నెట్ స్కూల్ నిర్మిస్తామన్నా హామీ ఏమైందని ప్రశ్నించారు. జాబ్ కాలండర్.. అది జోకు క్యాలెండర్ గా ఉందని, దాంట్లో పస లేదన్నారు. గ్రూప్-1లో జీవో 29 రద్దు చేయాలన్నారు. హామీలను నెరవేర్చే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నియో జకవర్గ నాయకులు మాజ్, మాధవ్, గణేష్, ప్రశాంత్, బషీర్ , విద్యార్థులు పాల్గొన్నారు.

కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

వికారాబాద్ జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్‌పై దాడికి నిరసనగా మంగళవారం భోజన విరామ సమ యంలో టీఎన్జీవో , జోగులాంబ గద్వాల తర పున జిల్లా కార్యదర్శి బీజాపూర్ ఆనంద్, జిల్లా నాయకులు విష్ణు పాల్గొని నిరసన చేపట్టారు. ఈ కార్యక్ర మంలో యూనియన్ నాయకులు మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పై దాడికి పాల్పడిన దుండగులను వెంటనే అరెస్టు చేసి చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి అటుప్రజలకు అనుసంధానంగా ఉంటున్న ప్రభుత్వ ఉద్యోగులపై ఇలాంటి దాడులు సహించబోమని , దోషులను కఠినంగా శిక్షించక పోతే అవసరమైతే పెన్డౌన్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో వీర భద్రప్ప, టీజీఓ అధ్యక్షులు రహీముద్దీన్, వెంకట రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ - గట్టు

వికారాబాద్‌లో రెవెన్యూ అధికారులపై జరిగిన భౌతిక దాడికి నిరసనగా గట్టు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది మంగళవారం నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొని భౌతిక దాడి చేసిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ సరిత రాణిని కోరారు.ఉద్యోగస్తులు, తహసీల్దార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ, అలంపూర్

వికారాబాద్ జిల్లా కలెక్టర్, ఇతర అధికారులపై జరిగిన దాడికి నిరసనగా మంగళవారం అలంపూర్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మంజుల ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. కలెక్టర్ ఇతర అధికారులపై దాడి చేసిన దుండగులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు మాసూం బాషా, సుచిత్ర, సీనియర్ సహాయకులు కరీం, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.





సర్వే సమగ్రంగా నిర్వహించాలి

• జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ భాగ్యలక్ష్మి





నవ తెలంగాణ - అలంపూర్

ఇంటింటి సర్వేను సమగ్రంగా నిర్వహించాలని జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ భాగ్యలక్ష్మి ఎన్యూ మరేటర్లకు సూచించారు. మంగళ వారం ప్రభుత్వం చేపట్టిన ఇంటి ంటికి కుటుంబ సర్వేలో భాగంగా అలంపూర్ మండల పరిధిలోని లింగనవాయి, క్యాతూర్ గ్రామాల్లోనిర్వహిస్తున్న సర్వే కార్యక్ర మాన్ని, గ్రామ పంచాయతీలను జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ అలంపూర్ ఎంపీడీవో పద్మావతి తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఎన్యూ మరేటర్లకు పలు సూచనలు చేశారు. సర్వే చేసేటప్పుడు కుటుంబ యజమాని, లేదా కుటుంబంలోని సభ్యుల ద్వారా వివరాలను తెలుసుకొని జాబితాలోని అన్ని ఆప్షన్స్ కరెక్టుగా నింపాలని సూచించారు.

నవతెలంగాణ - గట్టు

మండలంలోని గొర్లకఖాన్‌దొడ్డి గ్రామంలో మంగళవారం చేపట్టిన సర్వేను గట్టు మండల స్పెషల్ అధికారి గోవిందయ్య పరిశీ లిం చారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న సర్వే నిర్వహిస్తున్న అధికా రుల ను సర్వేపై అడిగి తెలుసుకున్నారు. సర్వేను తప్పులు లేకుండా పూర్తి చేయాలని సూచించారు. అంతేకాకుండా కుటుంబ యజమానులకు కూడా సర్వే చేస్తున్న అధికారులను ఇబ్బంది పెట్ట కుండా అన్ని విషయాలు వారిని అడిగిన వాటికి సమాధానం చెప్పాలన్నారు. ఎంపీడీఓ చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

జీ.ఓ.టీ ఫలితాల తర్వాతే ..
కంపెనీలు పత్తి విత్తనాలను తీసుకువెళ్లాలి

• నడిగడ్డ హక్కుల పోరాట సమితి
జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జీ. ఓ.టీ ఫలితాలు వెలువడిన తర్వాతనే పత్తి విత్తనాలను కంపెనీలకు తరలించాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగల్ల రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇన్సూరెన్స్ పేరిట సీడ్ ఆర్గనైజర్లు దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. జిన్నింగ్ చార్జీలను దూది గింజలకు కంపెనీ భరించి, డిలింట్ దూది కు మాత్రమే రైతు నుంచి వసూలు చేయాలన్నారు. జిల్లాలో అత్యధికంగా విత్తన పత్తిని సాగు చేస్తున్న రైతులపై మధ్యవర్తులు, కంపెనీల దోపిడీ యధేచ్ఛగా సాగుతున్నదని, ఇలాంటి వారిపై ప్రభుత్వం ఎస్మా చట్టాన్ని ప్రయోగించాలన్నారు. గతంలో సీడ్ పత్తిని పండించిన రైతుల నుంచి శాంపిల్ మాత్రమే తీసుకెళ్లి జీ.వో.టీ ఫలితాల తర్వాత మిగతా పత్తి విత్తనాలను తీసుకెళ్లే వారని , ప్రస్తుతం మొత్తం పత్తి విత్తనాలను కంపెనీలు తీసుకెళ్లి పాస్, ఫెయిల్ పేరిట రైతులను నిండా ముంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం శాంపిల్ మాత్రమే తీసుకెళ్లి జీ.వో.టి ఫలితాల్లో పాసైన తర్వాతనే విత్తనాలను తీసుకెళ్లాలన్నారు. అలాగే రైతులపై జిన్నింగ్ చార్జీల పేరిట దోపిడీ చేస్తున్నారన్నారు. కేవలం లింట్ దూదికి మాత్రమే రైతుల నుంచి జిన్నింగ్ చార్జీలను వసూలు చేయాలని, మిగతా విత్తన దూదికి (విత్తనాలు గల దూది) కంపెనీలు లేదా ఆర్గనైజర్లు భరించాలని అన్నారు. ఇన్సూరెన్స్ పేరిట రైతులను నిండా ముంచుతున్నారని, విత్తన పత్తిని తెచ్చి మీ మిల్లులో వేసిన తర్వాత మొత్తం బాధ్యత ఆర్గనైజర్లు, కంపెనీలదేనని అన్నారు. ఈ దోపిడీపై కలెక్టర్‌ని కలిసి విన్నవిస్తామని, త్వరలో కార్యాచరణ ప్రకటిస్తూ ఉన్నత స్థాయి అధికారులు, వ్యవసాయ శాఖ మంత్రిని కలిసి ఇక్కడ జరుగుతున్న దోపిడీని వివరిస్తామని అన్నారు. అవసరమైతే న్యాయ స్థానాలకు వెళ్తామన్నారు. ఈ సమావేశంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా కార్యదర్శి లవన్న, మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు, గట్టు మండల అధ్యక్షుడు బలరాం నాయుడు, నాయకులు శ్రీనివాస్ యాదవ్, ప్రేమ్ రాజ్, వెంకట్రాములు ,దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా విద్యాధికారిగా ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులంబ గద్వాల జిల్లా ఇన్చార్జి డీ ఈఓగా హబూబ్ నగర్ జిల్లా డీఈవో రవీందర్ పనిచేస్తూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్గా పట్టుబడ్డ విషయం తెలిసిందే. ఆయన స్థానంలో జోగులాంబ గద్వాల జిల్లా డీఈవోగా ప్రవీణ్ కుమార్ నియమిస్తూ ప్రభుత్వంఉత్తర్వులు జారీచేసినట్లు అధికారులు తెలిపారు.

వరి కోత మిషన్ కిందపడి రైతు మృతి



జోగులాంబ గద్వాల :

వరి కోత మిషన్ కిందపడి రైతు మృతి చెందిన ఘటన మల్దకల్ మండలం తాటి కుంట గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. బంధువులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కమ్మరి భీమన్న తన పొలంలో వరి వరి పంటను వరి కోత మిషన్ సహా యంతో పంటను కోయి స్తున్నారు. పంట సరిగా కోస్తున్నారా లేదా అని తెలుసు కునేందుకు మిషన్ వెనుక తిరుగుతుండగా వరి కోత మిషన్ డ్రైవర్ వెనుక వస్తున్న రైతును చూసుకోకుండా మిషన్‌ను రైతుపై ఎక్కించడంతో తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం కర్నూల్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రైతు మృతి చెందినట్లు బంధువులు తెలిపారు.